


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 15 ఏప్రిల్ 2026 | వెల : 4/-


## తెలంగాణ రాష్ట్రానికి
# తీరని నష్టం

- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శ
- ప్రధాని మోదీకి లేఖ రాసిన రేవంత్ రెడ్డి
- గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారు



హైదరాబాద్

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు పాలనతో - మిగతా3లో



## బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ

- బీజేపీ తొలి సీఎంగా రికార్డ్
- బిహార్‌లో బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎంపికైన సమ్రాట్ చౌధరీ
- నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు
- బుధవారం లోక్‌భవన్‌లో సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లుగా సమాచారం.



## ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయం
# వెనక్కి తీసుకోవాలి

- మంత్రి ప్రభాకర్
- ఈ నెల 22 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటన
- స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కోరిన మంత్రి

హైదరాబాద్

తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగిన విషయం తెలిసిందే. ఈ నెల 22 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటనపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. బీఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు సమ్మెను ప్రేరేపిస్తున్నారని, వారి ప్రలోభాలకు గురికావొద్దని మంత్రి హితవు పలికారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనను నేరుగా కలవొచ్చని స్పష్టం చేశారు. - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్ పవర్‌ప్లాంట్‌లో బాయిలర్ పేలుడు..

- 10 మంది మృతి.. 40 మందికి గాయాలు
- ప్రమాద స్థలంలో శిథిలాల కింద మరికొందరు కార్మికులు చిక్కుకుని ఉన్నట్లు అనుమానం
- ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్

## రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్
## ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి

- కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది
- బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు మమతా ప్రభుత్వమే అవకాశం ఇచ్చింది
- రాహుల్ గాంధీ ఆరోపణలు



# తెలంగాణలో నిప్పుల వర్షం

- ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. రాష్ట్రంలో మండుతున్న ఎండలు
- ఉదయం 9 గంటల నుంచే భానుడి భగభగలు
- రాష్ట్రంలో 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. పగటి పూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నారు. రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. నిన్న ఉమ్మడి నిజామాబాద్‌లో 42.4, ఆదిలాబాద్‌లో 42.3 ఉష్ణోగ్రతలు, ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 41, ఖమ్మంలో 40.4 ఉష్ణోగ్రతలు, హైదరాబాద్‌లో 40.1 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒకవైపు ఎండ తీవ్రత మరోవైపు ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ అధికారులు - మిగతా3లో



## 850కి లోక్‌సభ స్థానాలు

- డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు
- మహిళా రిజర్వేషన్ల అమలుకు కేంద్రం సిద్ధం
- దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- 2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంచాలని బిల్లులో ప్రతిపాదించిన కేంద్రం
- ఈనెల 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రం

## ఆర్థికవృద్ధి ప్రకారం చట్టసభల్లో
# సీట్లు పెంచే విధానం ఎక్కడా లేదు



- ఆర్థికవృద్ధి సూచీ ప్రకారం వెళ్తే ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌లో అసెంబ్లీ సీట్లు తగ్గుతాయి
- అబద్ధాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి
- ఈసారి జనగణన, కులగణన పూర్తి కావడానికి సమయం ఎక్కువ పడుతుంది
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్

జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి నష్టమనే భావించే ప్రధాని మోదీ కొత్త ప్రతిపాదన చేశారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గతంలో ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. ఆర్థికవృద్ధి సూచీ ప్రకారం చట్టసభల్లో సీట్లు పెంచే విధానం ప్రపంచంలో ఎక్కడా లేదని అన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ సీట్ల పెంపులో ఆర్థికవృద్ధి సూచీ విధానాన్నే పాటిస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒకవేళా తెలంగాణలో ఆర్థికవృద్ధి సూచీ ప్రకారం వెళ్తే ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అసెంబ్లీ సీట్లు తగ్గుతాయని జోస్యం - మిగతా3లో



## ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

- డెహ్రాడూన్ పర్యటనలో ప్రధాని మోదీ
- దిల్లీ, డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం
- చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు
- ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలించింది
- హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు

## మూసీ వంతెనలకు
# సామర్థ్య పరీక్షలు

- అత్యాధునిక డ్రోన్లతో గంటల్లోనే విశ్లేషణ
- అణువణువూ చిత్రీకరించే అత్యాధునిక డ్రోన్లతో గంటల్లోనే విశ్లేషణ
- జేఎన్‌టీయూ ప్రొఫెసర్ ప్రాజెక్ట్‌కు కేంద్రం నుంచి రూ.1.70 కోట్లు
- వంతెనల సామర్థ్య పరీక్షలను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక



హైదరాబాద్

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మూసీ నదిపై ఉన్న 15 వంతెనల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు రంగం సిద్ధమైంది. జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్ అనిత షీలా, హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఏరో ఫోర్జ్ ల్యాబ్ అంకుర సంస్థలు డ్రోన్ల ద్వారా వంతెనల సామర్థ్య పరీక్షలను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలో నివేదికలు ఇవ్వనున్నాయి. డ్రోన్ సాంకేతికపై పరిశోధనలు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ అనిత షీలా వంతెనల సామర్థ్య పరీక్షలకు డ్రోన్లను ఉపయోగిస్తే మరింత కాలం పరిరక్షించవచ్చని చెబుతున్నారు. పుణెలోని మూలా ముథా నది వంతెన సామర్థ్య పరీక్షలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ సంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి నివేదిక అందజేశారు. అలాగే మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులోనూ 15 వంతెనలకు ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తామంటూ ప్రతిపాదనలు చేశారు. దీంతో ఆ డిపార్ట్‌మెంట్ అధికారులు - మిగతా3లో

# తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం

-మొదటిపేజీ తరువాయి
పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు నాణ్యమైన విద్య కోసం**
సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

**తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం**
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర**
కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేద్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.
"గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నాం. వెనుక నుంచి గోతులు తవ్వేవారిని మీరే ఏదో ఒకటి చేయకపోతే నష్టం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోంది"

**ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి లేఖ**
లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని, జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలని, కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దని కోరారు. మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడిపెట్టవద్దని డిమాండ్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజనలో హైబ్రిడ్ మోడల్ పాటించాలని, జనాభా నియంత్రణ, ఆర్థికవృద్ధి సాధించిన రాష్ట్రాలకు నష్టం చేయొద్దని తెలిపారు. పెరిగే సీట్లలో 50శాతం జనాభా ప్రాతిపదికన కేటాయించాలని, మిగతా 50శాతం సీట్లు ఆర్థికవృద్ధి ప్రాతిపదికన కేటాయించాలని, దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించడం సరికాదని లేఖలో పేర్కొన్నారు. రేపు రాత్రికి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు.

# మూసీ వంతెనలకు సామర్థ్య పరీక్షలు

-మొదటిపేజీ తరువాయి
రూ.1.70 కోట్లు మంజూరు చేశారు.

**డ్రోన్లతోనే ఎందుకంటే?**
అమెరికా, ఐరోపా దేశాల్లో డ్రోన్లతో వంతెనల సామర్థ్యాన్ని గంటల వ్యవధిలో వాటిని చిత్రీకరించి సివిల్, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ నిపుణులు నివేదించి ఆ లోపాలను గుర్తిస్తున్నారని ప్రొఫెసర్ అనిత షీలా తెలుసుకున్నారు. దీని ఆధారంగా చర్యలు తీసుకుంటే 40-50 సంవత్సరాల వరకు ఆ మూసీ వంతెనలు నిక్షేపంగా ఉంటాయని ఆ నివేదికల్లో ఉన్నాయి. ఈ మేరకు ఆమె పుణెలో వంతెన సామర్థ్యాన్ని పరీక్షించారు. సివిల్ ఇంజినీర్ల బృందం నిర్వహించే సర్వే, కాంక్రీట్ టెస్టులు, దానికి సంబంధించిన ఫలితాలకు 15 రోజులు సమయం తీసుకుంటే, షీలా బృందం రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించింది.

**మిషన్ లెర్నింగ్ ద్వారా ప్రాథమిక నివేదిక**
లమన శరీరాన్ని ఎలా ఎక్స్‌రే తీస్తారో అదే తరహాలో డ్రోన్ల ద్వారా వంతెనల సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. అందులో ఏ భాగాన్ని తాకకుండా అత్యాధునిక సాంకేతిక సమాచార పరిజ్ఞానంతో డ్రోన్లు ఆపాదమస్తకం చిత్రీకరిస్తాయి. ఫొటోలు, దృశ్యాలతో పాటు వంతెన అంతర్భాగంలో లోపాలను మిషన్ లెర్నింగ్ ద్వారా విశ్లేషించి ప్రాథమిక నివేదిక అందిస్తాయి. ఇది కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ సహకారంతో ఒక్కో అంశంపై పూర్తి వివరాలు తెలుస్తాయి. వాటి ఆధారంగా సివిల్, స్ట్రక్చరల్ ఇంజినీర్లు లోపాల సవరణకు సంబంధించి నివేదికను రూపొందిస్తారు. దీని ఆధారంగా పరిరక్షణ చర్యలు తీసుకోవచ్చు. మూసీ వంతెనల సామర్థ్య పరీక్షలు నిర్వహిం



చేందుకు ఒక్కో వంతెనకు రెండు, మూడు గంటల సమయం సరిపోతుందని ప్రాజెక్ట్ బృందం సభ్యులు డాక్టర్ ఆదర్శ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రయోగిస్తున్న డ్రోన్‌లో మల్టీస్పెక్ట్రమ్ కెమెరాలు, దూరం నుంచే పనిచేసే సెన్సర్లు ప్రత్యేకమని తెలిపారు.

**మూసీ సుందరీకరణ పనుల్లో మరింత వేగం**
మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వరాలయానికి భూమి పూజా కూడా పూర్తయింది. గాంధీ సరోవర్‌కు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో ఇప్పటికే కొంత ఊరట లభించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనుల్లో వేగం పెంచే అవకాశం ఉంది. మూసీ నదిలో మురుగునీరు కలవకుండా ఎస్‌టీపీల నిర్మాణం, నది పరివాహక ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్, చెక్ డ్యామ్‌ల ఏర్పాటు వంటి పనులపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. గాంధీ సరోవర్, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు సంబంధించి అన్ని రకాల అనుమతులు తీసుకున్న తర్వాతే ముందుకేళ్తామని న్యాయవాది ఎన్‌జీటీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టు సమగ్ర నివేదిక పూర్తి అవుతోందని, గాంధీ సరోవర్‌కు సంబంధించి తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది. ఆ తర్వాత పర్యావరణానికి ఏమైనా నష్టం జరుగుతుందా అనే అంశాన్ని కూడా విశ్లేషిస్తామని ఎన్‌జీటీకి హామీ ఇచ్చారు.

# తెలంగాణలో నిప్పుల వర్షం

-మొదటిపేజీ తరువాయి
ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎల్లుండి నుంచి ఎండలు మరింత ఠారెత్తించనున్నాయని అధికారులు తెలిపారు. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రకటించారు. ఎల్లుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఎల్లుండి నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాగల ఐదు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలతోపాటు హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు అరెంజీ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. వడగాల్పుల తీవ్రత కూడా ఉత్తర తెలంగాణ జిల్లాలపైనా ఉంటుందంటుని అన్నారు. "గత రెండు రోజులుగా ఎండ వేడిమి, తీవ్రత రోజురోజుకు పెరిగిపోతుంది. నిన్న ఎండ వేడిమితో పాటు గాలిలో తేమ శాతం పెరిగింది. అదిలాబాద్? జిల్లా 42 డిగ్రీల ఉష్ణతీవ్రత కొనసాగుతోంది. నిజామాబాద్? జిల్లా 42.4 డిగ్రీల ఉష్ణతీవ్రత కొనసాగుతోంది. హైదరాబాద్? నగరంలో గత మూడు రోజులుగా క్రమేపి పెరుగుతూ వచ్చింది. నగరంలో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న 5 రోజుల పాటు ఉష్ణోగ్రతపెరిగే అవకాశం ఉంది"

**హైదరాబాద్‌లో ఈ ఏడాది తొలిసారిగా 40లీజ దాటింది.**

| | |
|---|---|
| హిమాయత్‌నగర్ | 40.6 |
| ముషీరాబాద్ | 40.6 |
| మెట్టుగూడ | 40.6 |
| బేగంపేట్ | 40.5 |
| మౌలాలీ | 40.5 |
| హయత్‌నగర్ | 40.5 |
| మలక్‌పేట | 40.5 |
| ఉప్పల్ | 40.4 |
| కాప్రా | 40.4 |
| మియాపూర్ | 40.4 |
| కార్వాన్ | 40.3 |
| యూసుఫ్‌గూడ | 40.3 |
| షేక్‌పేట | 40.2 |
| రాజేంద్రనగర్ | 40.2 |
| శేరిలింగంపల్లి | 40.1 |

వచ్చే 6రోజుల్లో ఉష్ణోగ్రతలు 41-42లీజ దాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

**వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**
వడ దెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలని ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం సూచనలు ఇస్తోంది.
ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల మధ్య వీలైనంత వరకు ఎండ నుంచి దూరంగా ఉండటం మంచిది.
తగినంత నీళ్లు లేదా జ్యూసులు లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా 104 డిగ్రీల ఫారెన్?హీట్? (40 డిగ్రీలకు చేరితే) వడదెబ్బ సోకినట్లుగా గుర్తించి వెంటనే హాస్పిటల్?కు తరలించాలి.
పట్టణ ప్రాంతాల్లో కూల్? వార్డులు ఏర్పాటు చేసి, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలి.
కార్మికులు మధ్యాహ్నం గంట లేదా రెండు గంటల పాటు నీడపట్టున విశ్రాంతి తీసుకోవడం ముఖ్యం.
పరిశ్రమలు, సంస్థల్లో పని చేసే కార్మికులకు రొటేషన్? పద్ధతిని అమలు చేయాలి.
వడదెబ్బ కారణంగా మృతి చెందితే ప్రభుత్వం పరిహారం అందిస్తుంది. దీనిని ఇటీవల రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంచింది. మండల స్థాయిలోని రెవెన్యూ, పోలీసు, వైద్య శాఖల అధికారులతో కూడిన త్రిసభ్య కమిటీ వడదెబ్బ మరణాలను నిర్ధారిస్తుంది.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి : -**
ఎండలో తప్పనిసరిగా బయటికి వెళ్లాలంటే టోపీ, గొడుగు, తెల్లని రుమాలు ధరించండి.
నీరు, ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలి.
తెల్లని నూలు వస్త్రాలు ధరించడం ఉత్తమం.
కూల్? డ్రింక్స్?, మత్తు పానీయాల జోలికి వెళ్లకూడదు.
వడదెబ్బ సోకిన వారికి 15 నిమిషాలకు ఒకసారి కోల్డ్? స్పాంజింగ్? చేయాలి. చికిత్స చేయించాలి.

## ఆర్థికవృద్ధి ప్రకారం చట్టసభల్లో సీట్లు పెంచే విధానం ఎక్కడా లేదు

-మొదటిపేజీ తరువాయి
చెప్పారు. ఈసారి జనగణన, కులగణన పూర్తి కావడానికి సమయం ఎక్కువ పడుతుందని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. జనగణన, కులగణన పూర్తి తర్వాతే డీలిమిటేషన్ కమిటీ వేయాలంటే మరింత సమయం పడుతుందని పేర్కొన్నారు. అందుకే జనగణనకు ముందే డీలిమిటేషన్ కమిటీ వేస్తామని చెప్పారు. కొత్తగా ఏర్పడే నియోజకవర్గాలకు సరిహద్దులు నిర్ణయించడానికి చాలా సమయం పడుతుందన్న ఆయన 2029 ఎన్నికలలోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయటం సాధ్యం కాదని అన్నారు. 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు.

**ప్రతి రాష్ట్రంలో 50 శాతం పెంపు**
రాష్ట్రాలకు ఇచ్చే నిధులను 32 నుంచి 42 శాతానికి ఎన్డీఏ సర్కార్ పెంచిందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. డీలిమిటేషన్‌ను జనాభా ప్రాతిపదికన చేస్తే దక్షిణాదికి నష్టమని ఇన్ని రోజులు అన్నారని ఇప్పుడు జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతున్నట్లు చెప్పారు. ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంపుపై కూడా కొంతమంది వితండవాదం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీయే తెలుగు ప్రజలను ఇన్నాళ్లు బంట్రోతులుగా చూసిందని, అంజయ్య, ఇతర సీఎంలను కాంగ్రెస్ పెద్దలు ఎలా అవమానించారో ప్రజలు గమనించారని గుర్తుచేశారు.

**రాహుల్ గాంధీ కేరళకు వలస రాలేదా?**
దక్షిణాదికి కీలక శాఖలు ఇవ్వట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారన్న కిషన్‌రెడ్డి ఉపరాష్ట్రపతి పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాది వాళ్లు కాదా? అని ప్రశ్నించారు. తనతో సహా ఎంతోమంది దక్షిణాది నేతలు కేంద్రమంత్రులుగా ఉన్నారని సమాధానమిచ్చారు. ఎంపీ లక్ష్మణ్ ఉత్తరాదికి వలసపోయారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారని రాహుల్‌గాంధీ యూపీ వదిలిపెట్టి కేరళకు రాలేదా? సూటిగా ప్రశ్నించారు. దక్షిణాది సీఎంలు వెళ్తే రాహుల్‌గాంధీ ఢిల్లీలో అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వట్లేదన్న ఆయన కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ బుద్ధితో రేవంత్‌రెడ్డి డబ్బుతో నడుస్తోందని ధ్వజమెత్తారు.

**రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడొద్దు**
సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదన ప్రకారం వెళ్తే అసెంబ్లీ సీట్లన్నీ జీహెచ్‌ఎంసీ పరిధిలోనే పెరుగుతాయన్న కిషన్ రెడ్డి అబద్ధాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. జనాభా ప్రకారం వెళ్తే దక్షిణాదికి నష్టమని గతంలో వాదించారని కొత్తగా ప్రతి రాష్ట్రంలో 50 శాతం ప్రకారం వెళ్తుంటే ఇప్పుడు కూడా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఏ పార్టీ అధికారంలో ఉండాలనేది అంతిమంగా ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు. ఏ రాష్ట్రానికి నష్టం జరగకూడదనే 50 శాతం నిష్పత్తి ప్రకారం పెంచుతున్నారని తెలిపారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వితండవాదం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అద్దాలమేడలో కూర్చుని ఎదుటివారిపై రాళ్లు విసరొద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నా. ఆయన చెబుతున్నది అంబేద్కర్ గారి ప్రతిపాదనకు పూర్తి విరుద్ధం. రేవంత్ రెడ్డి 50 శాతం జనాభా ఆధారంగా, 50 శాతమే అభివృద్ధిని చూసి లోక్?సభ, అసెంబ్లీలో సీట్లు పెంచాలని అంటున్నారు. ప్రపంచంలో ఎక్కడా విధానం అందుబాటులో లేదు. ఇలా చూస్తే తెలంగాణలో ఆదిలాబాద్?, మహబూబ్?నగర్?లలో సీట్లు తగ్గించి, హైదరాబాద్?, రంగారెడ్డి జిల్లాల్లో అసెంబ్లీ సీట్లు పెంచుతారా" -కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి

## ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి
జేఏసీ తమతో మాట్లాడి తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. ఖైరతాబాద్?లోని రవాణాశాఖ కార్యాలయంలో జరిగిన అరైవ్ అలైవ్ కార్యక్రమం అనంతరం ఆర్టీసీ సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఆర్టీసీ ఉద్యోగుల మూడు ప్రధాన డిమాండ్లపై కమిటీ వేశామని, ఆ కమిటీ ఆ అంశాల మీదనే పని చేస్తోందని తెలిపారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ఆర్థిక శాఖతో చర్చించేందుకు తాను కూడా వారితో కలిసి వస్తానని హామీ ఇచ్చారు. సమ్మె ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడతారని, సమ్మెకు వెళ్లొద్దని ఆర్టీసీ ఉద్యోగులను కోరారు. తాను కూడా ఉద్యమ నేతనే అని, తనకు ఆర్టీసీ అన్నా కార్మికులు అన్నా, ఉద్యోగులు అన్నా అభిమానం ఉందని అన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతంగా వ్యవహరిస్తోందని అన్నారని, గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే అణిచివేసిందని గుర్తుచేశారు. ఎలక్ట్రిక్ బస్సులు కేంద్ర ప్రభుత్వ పథకం నుంచి తీసుకొచ్చినవి అని, వాటిపై అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈవీ బస్సులు రావడం వల్ల ఆర్టీసీలో ఏ ఒక్క ఉద్యోగం పోదని తాను గ్యారెంటీ ఇస్తున్నానని స్పష్టం చేశారు. "ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయం వెనక్కి తీసుకోవాలి. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ప్రజాప్రయోజనాల కోసం కార్మికులు కృషి చేయాలి. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. ఆర్టీసీ విలీనానికి సంబంధించి కమిటీ పని చేస్తోంది. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు చెప్పుకోడానికి మా తలుపులు తెరిచే ఉన్నాయి. కార్మికులు ఎవరైనా వచ్చి సమస్యలు చెప్పవచ్చు"

**స్పందన రాకపోవడంతో సమ్మె**
ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో జేఏసీ నేతలు మార్చి 13వ తేదీనే సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి సమ్మె నోటీసు అందజేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలని యూనియన్? నాయకులు డిమాండ్ చేశారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా మహాలక్ష్మి పథకం కింద ఇచ్చే రూ.350 కోట్లలో ఎలాంటి కోతలు, షరతులు లేకుండా సక్రమంగా విడుదల చేయాలని వారు గతంలో సమ్మె నోటీసు ఇచ్చిన సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ నెల 22 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది.

## 70 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..





మాజీ సర్పంచ్ హనుమంత్ కార్యదర్శి అనిల్

**అందోల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మాజీ సర్పంచ్ హనుమంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అలాగే మాజీ సర్పంచ్ హనుమంత్ పంచాయతీ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదాను భారత రాజ్యాంగాన్ని అందించరని, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రాజకీయంగా సామాజికంగా ఉద్యోగ పరంగా జనాభా ప్రాతిపదికన వారికి అవకాశాలు కల్పించారనిపేర్కొన్నారు. విద్యను ప్రతి ఒక్కరికి అందించాలని గొప్ప సంఘసంస్కర్తగా అంబేద్కర్ స్ఫూర్తిని అందించారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి అనిల్,ముదిరాజ్ జిల్లా నాయకులు యాదవ్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అంజన్న,సాలే జగదీష్,కోడూరు నాగన్న, సాలె పాండు,వార్డు నెంబర్ తలారి రాములు,వట్టిపల్లి చిన్నబాబులు,మేదరి,శంకర్ వార్డ్ మెంబర్ నరసింహులు, కళ్లెం నాగరాజ్,అంజి ముదిరాజ్ నాని ముదిరాజ్,దూదేకుల కాజా మియా పాల్గొన్నారు

## అంబేడ్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం..

ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు..

పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు పి.కార్తీక్ రెడ్డి,ఎస్.వెంకటేష్,లు







**రాజేంద్రనగర్,ఏప్రిల్14(సూర్యరేఖ ):**అంటరానితనం,కులవివక్షకు వ్యతిరేకం గా నిరంతరం పోరాడిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పి.కార్తీక్ రెడ్డి,ఎస్.వెంకటేష్, లు అన్నారు.జై భీమ్ జై రామ్ ఉత్సవల కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా రాజేంద్రనగర్, ఎర్రగూడ,కాటేదాన్ డివిజన్,పలు ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..సమాజంలోని అసమానతలను తొలగించి,అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ సమాజంలో సమానత్వం న్యాయం,స్వేచ్ఛ కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులు కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కులవివక్ష నిర్మూలన కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.కాటేదన్ డివిజన్ పరిధిలోనీ దళిత బస్తీలో జగదీష్ ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కటేదన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,కొంపల్లి జగదీష్,సింహాద్రి,జె సునీల్,అశోక్ కుమార్,వెంకటరమణ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ.. .బాబాసాహెబ్ చూపిన బాటలో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జై బీమ్ జై రామ్ ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కోయిల జీవన్ దాస్,అధ్యక్షులు దాసరి రమేష్,వైస్ ఛైర్మెన్ నందిగామ నర్సింహ,కార్యదర్శి మంగళవారం శ్రీనివాస్,కోశాధికారి పలుగుచెరువు మహేందర్,ఉప కోశాధికారి ఎడ్లకాడి చంద్రశేఖర్,దేశాల భూపాల్,అర్చన జైప్రకాష్,సుభాష్ రెడ్డి,సదాలక్ష్మి,ధర్మారెడ్డి,శ్రీరామ్ రెడ్డి,చిత్తారి, నరేందర్,నరేష్ యాదవ్,గుమ్మడి కుమార్,శీలం తిరుపతి రెడ్డి,యాదయ్య, జహీర్ ఖాన్,అక్కెం రాఘవేందర్ యాదవ్,రాజేష్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం,చిరంజీవి,కృష్ణ ముదిరాజ్,రవీందర్ యాదవ్,నరేష్,స్థానిక వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పర్ పల్లిలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజేంద్రనగర్,ఏప్రిల్14సూర్యరేఖ)** ఉప్పర్ పల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,పలుగుచెరువు మహేష్,అనుముల జాన్ పాల్,అధ్యక్షులు సన్న జగన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





**అందోల్,ఏప్రిల్14సూర్యరేఖ):** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మాజీ సర్పంచ్ హనుమంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి అనిల్,ముదిరాజ్ జిల్లా నాయకులు యాదవ్ ముదిరాజ్,ముదిరాజ్ సంగం అధ్యక్షులు అంజన్న,సాలే జగదీష్,కోడూరు నాగన్న సాలె పాండు,వార్డు నెంబర్ తలారి రాములు,వట్టిపల్లి చిన్నబాబులు,మేదరి,శంకర్ వార్డ్ మెంబర్ నరసింహులు, ఒకళ్లెం నాగరాజ్,అంజి ముదిరాజ్,నాని ముదిరాజ్,దూదేకుల కాజా మియా పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నారాయణపేట,ఏప్రిల్14సూర్యరేఖ):** నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోనీ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్,ఎస్పీ, ప్రజాప్రతినిధులు అధికారులు దళిత సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించా రు .అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ.."విద్య మనసుని బానిసత్వం నుంచి విముక్తి చేస్తుంది,సమానత్వం కోసం పోరాడే శక్తిని ఇస్తుందని నమ్మిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియడారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఈడి ఖలీల్,ఎస్సి అసిస్టెంట్ ఎస్సి డిడి,డిపిఆర్ఓ ఎంఏ రషీద్,డిఎస్పి లింగయ్య,ఎస్సై వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్వేత సత్త యాదవ్,అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ అధ్యక్షులు యు.మహేష్,జాతర కమిటీ నాయకులు ఈశ్వరమ్మ, టి.హన్మంత్, మాధవ్,సోఫీ దళిత నాయకులు సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి



**ఉమ్మడి ఆదిలాబాద్,ఏప్రిల్14సూర్యరేఖ):** మంచిర్యాల జిల్లా కేంద్రం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ పార్టీ పార్నంది రమేష్ చంద్ర ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ సారథ్యంలో స్థానిక మంచిర్యాల ఐబిలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ మేరకు అంబేద్కర్ కు వారు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కలువల శంకర్,బోయిని షారోన్,విజయ్,దుర్గ మల్లేష్, దుర్గం విష్ణువర్ధన్,ఉయ్యాల శోభన్,సమ్మయ్య బాపు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**అందోల్,ఏప్రిల్14సూర్యరేఖ):** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం శంషుద్దీన్పూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సర్పంచ్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువజన సంఘాల నాయకులు,పెద్దలు,సోదరీమణులు భారీగా పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు.

## యువ రైతు నాగరాజును అభినందించిన రాయికోడ్ మండలం రైతులు ప్రజలు



**అందోల్,ఏప్రిల్14సూర్యరేఖ):** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామానికి చెందిన యువ రైతు పి.నాగరాజు మునగ సాగు చేసి,సహజ పద్ధతిలో మునగ పొడి తయారు చేస్తున్నారు.మునగలో ఉన్న పోషక విలువలు రక్తంలో చక్కెర నియంత్రణ,రోగనిరోధక శక్తి పెంపులో సహాయపడతాయి.ఈ నేపథ్యంలో నాగరాజు ఎలాంటి రసాయనాలు లేకుండా మునగ ఆకులను శుభ్రపరిచి,ఎండబెట్టి నాణ్యమైన పొడిని తయారు చేస్తున్నారు."ప్రజలకు సహజమైన పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం ప్రారంభించాను" అని నాగరాజు తెలిపారు .స్థానికంగా ఈ మునగ పొడికి మంచి ఆదరణ లభిస్తోంది.నాగరాజు ప్రయత్నం ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు...

రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అభివృద్ధి కాగితాలపై కాదు,క్షేత్ర స్థాయిలో కనిపించేలా చర్యలు

ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణం

పేదలకు ఇళ్లు,రైతులకు మద్దతు,మహిళలకు ఆర్థిక సాధికారత ప్రభుత్వ లక్ష్యం

విద్య పేదలకు నిజమైన ఆస్తి,సమాన విద్యావకాశాలే సమాజ పురోగతికి పునాది

ఖమ్మంలో 5 యంగ్ ఇండియా పాఠశాలలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

యువత భవిష్యత్తుకు స్కిల్ డెవలప్‌మెంట్,విద్యా సంస్కరణలు కీలకం

కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి,తల్లాడ మండలంలో జీపీ భవనం,ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం,ఏప్రిల్14సూర్యరేఖ):** ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం,అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంగళవారం మంత్రి,సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంత అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు అలాంటి ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటని,ప్రతి పాఠశాల సుమారు రూ.200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్నదని తెలిపారు.అభివృద్ధి కేవలం కాగితాలపై కాకుండా క్షేత్ర స్థాయిలో కనిపించేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్,కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో పేదలకు ఇళ్ల నిర్మాణం విస్మరించిందని,ప్రజా ప్రభుత్వం ప్రస్తుతం మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.త్వరలోనే రెండో దశ ప్రారంభించి,తరువాత మూడో,నాలుగో దశల్లో కూడా ప్రతి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.విద్యే పేదలకు ప్రభుత్వం అందించే అత్యంత విలువైన ఆస్తి అని పేర్కొన్న మంత్రి, ప్రతి నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాల్లో రూ.200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మించి అన్ని వర్గాల,మతాల పిల్లలు ఒకేచోట చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తాను కల్లూరుకు చెందిన వాడినని,కల్లూరు యంగ్ ఇండియా పాఠశాలను పాలేరు కంటే ముందే పూర్తి చేసేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఆరోగ్య రంగానికీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,సత్తుపల్లి ప్రాంతంలో రేపు మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించనున్నామని తెలిపారు.ఒక కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని,తొలి సంవత్సరంలోనే నిరుద్యోగ యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని అన్నారు.25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల వరకు 20 వేల 654 కోట్ల రుణమాఫీ,రైతు భరోసా ఎకరాకు 12 వేల వరకు పెంపు,సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం కేవలం జీఓలు ఇచ్చిన పంచాయతీ,ఆర్ అండ్ బీ రోడ్ల పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తోందని,రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు.యంగ్ ఇండియా పాఠశాలలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.రహదారి పనులు పూర్తి చేయడానికి రైతులు సహకరించాలని,అవసరమైన చోట భూములు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.అవసరమైన చోట ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములు కూడా కల్పిస్తుందని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సుమారు 100 యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తుండగా,ఖమ్మం జిల్లాలో సుమారు 5 పాఠశాలలు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు.ప్రతి పాఠశాల సుమారు 2500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు.ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల వి...

# బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పుర చైర్మన్ మోహన్ నాయక్





**ఖమ్మం,ఏప్రిల్14సూర్యరేఖ):** అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచ దేశాలలో చిరస్థాయిగా నిలిచిందని కల్లూరు మున్సి పాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు.మంగళవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామంలో జంగం నరసింహారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు,ధాతల సహాయ సహకారంతో నూతనంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉంతో పట్టుదలతో అంబేద్కర్ పై ఉన్న అభిమానంతో ఆయన రాసిన రాజ్యాంగం ప్రపంచ దేశాలు స్వీకరించి అన్ని దేశాలలో ప్రజలకు సమానత్వపు హక్కులను అందించి,పుట్టిన బిడ్డ నుండి మరణించే వ్యక్తి వరకు అనేక విధాలుగా అన్ని కులాలకు సమాంతరంగా హక్కులను కల్పించి ప్రతి భారతీయ పౌరుడు తమ ఓటు హక్కును ఉపయో గించుకునేలా స్వేచ్ఛ జీవిగా తమ కులాన్ని మతాన్ని సగర్వంగా చెప్పుకునేలా రాజ్యాంగంలో హక్కులను కల్పించి ప్రభుత్వ ఉద్యోగాలలో గొప్పస్థానాన్ని కల్పించిన ఏకైక మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు,భూపాలపల్లి జిల్లా ఉద్యమ శాఖ అధికారి జినుగు మరియన్న,కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు రాంబాబు ఉబ్బన,కనపర్తి శ్యామల,గుండ్ల పుల్లారావు,యాస నాగమణి శ్రీకాంత్,ఉపాధ్యాయులు దామాల ప్రసాద్,శ్రీనివాసరావు బీరవల్లి,సురేష్ ముత్తమాల,బైర్ల కాంతారావు,పెరుమాళ్ళ ముత్తయ్య,కట్ట ఆర్లప్ప,శిరసాని రాజు,వేము సాగర్,వాడపల్లి శ్రీనివాసరావు,వేము రాజు,పెరుమాళ్ళపల్లి రాంబాబు ,అమర్లపూడి సతీష్,శరత్,సురేష్,జంగం యాకోబు,బాలరాజు ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి..

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్,ఏప్రిల్14(సూర్యరేఖ)** మరణించిన కార్మికుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.అత్తాపూర్ సర్కిల్ పరిధిలో శాస్త్రి పురం దానమ్మ జోపిడి ప్రాంతంలో పరమేశ్వరి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లో 15సంవత్సరాల నుండి పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న పి.బాలమణి(50) ఆకస్మాత్తుగా మరణించారు.మరణించిన కార్మికురాలీ విషయం తెలుసుకున్న తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు.మరణించిన కార్మికురాలి కుటుంబానికి దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలని,మరణించిన కార్మికురాలి కుటుంబానికి అండగా నిలువాలని కోరారు.అంతేకాకుండా వనంపల్లి జైపాల్ రెడ్డి,శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ) లు విక్రమ్,శ్రీకాంత్,వెంకటేష్,రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్, సాయిలు ,రాజు,పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వారి గ్రామం పెద్ద షాపూర్ కు వెళ్లి ఆమె కుమార్తెకు రూ.20వేలు దాన సంస్కారాల ఖర్చుల నిమిత్తం అందజేశారు.అనంతరం బాలమణి ప్రార్థివ దేవానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె ఆత్మకుశాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని చెప్పారు.దహన సంస్కారాలు పూర్తి అయిన తర్వాత వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం పెట్టిస్తామని కుటుంబం సభ్యులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు..



**రాజేంద్రనగర్,ఏప్రిల్14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి అన్నారు.మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కాటేదాన్ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోద పాండుయాదవ్ అధ్యక్షత వహించగా,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి,రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ గుప్తా,రంగారెడ్డి జిల్లా బీసీ మోర్చా కార్యదర్శి నెల్లుట్ల జగన్,బీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రావుల భాస్కర్,బీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మరాజు నరసింహ,డివిజన్ మాజీ అధ్యక్షులు అడికే జనార్దన్,మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ,రంగారెడ్డి జిల్లా నాయకులు సంతు గౌడ్,ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రామారావు,ఎస్టీ మోర్చా అధ్యక్షులు గోపాల్ నాయక్,గునవంత్ రావు,దినకర్,రాంబాబు,మాజర్, కొమురన్న, యాదగిరి ,బస్వరాజు,తదితర నాయకులు,కార్యకర్తలు,పార్టీ సీనియరు ,,పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్14(సూర్యరేఖ)**అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్,లు అన్నారు.మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళి అర్పించారు.నివాళులర్పించిన వారిలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్,నార్సింగి మున్సిపల్ మాజీ చైర్మన్,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో అక్షదీప్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..

**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కార్వాన్,గుడిమల్కాపూర్,మెహిదీపట్నం ప్రాంతాలలోని అక్షదీప్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారు.మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో తేజస్విని 470 మార్కుల గాను 467 మార్కులు ,వి.ప్రణయ్ కుమార్ 466 మార్కులు,బి.రిషితా 465 మార్కులు,కె.పూజితా శర్వాని 465 మార్కులు,మొదటి సంవత్సరం బైపిసి గ్రూపులో పి.మాన్య 440 మార్కులకు గాను 437 మార్కులు,కీర్తి ఠాకూర్ 436మార్కులు, రాన్విత బాయి 436మార్కులు,బి.అక్షర 433 మార్కులు, ఎంఇసి మొదటి సంవత్సరం గ్రూపులో నందిని రాజ్ 500 మార్కుల గాను 461 మార్కులు,సిఇసి మొదటి సంవత్సరం గ్రూపులో పి.బిందు 500 మార్కుల గాను 472 మార్కులు సాధించి మొదటి స్థానాల్లో నిలిచారు.ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపులో షఫియా అమ్రోజ్ 1000 మార్కులకు గాను 984మార్కులు,సాహెబ్ ఖాతూన్ 983మార్కులు,ఫరీహ జఫ్రీ 979 మార్కులు,కె.శరణ్య 969మార్కులు,రీంషా తనియా షరీఫ్ 969 మార్కులు,ఆఫీయా సాదిఖ్ యుఅ 963 మార్కులు,ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో మహమ్మద్ ఆఫాన్ అహమద్ 1000మార్కులకు







గాను 985 మార్కులు,నాగేశ్వరి 982 మార్కులు, కోషిక్ 976 మార్కులు,ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో మొహమ్మద్ జాక్వన్ అలీ 1000 మార్కులకు గాను 953 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అక్షదీప్ కళాశాల డైరెక్టర్ అక్రమ్ అలీ,అక్షదీప్ కళాశాల సిబ్బంది శాలువాలతో సత్కరించి అభినందిం చారు.ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధిస్తూ అక్షదీప్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం ముందంజలో ఉంటుందని అక్షదీప్ కళాశాల డైరెక్టర్ అక్రమ్ అలీ తెలిపారు .విద్యార్థులకు బోధించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**నిజాంపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీరేణుక మాత ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1985-86బ్యాచ్ కు సంబంధించి మంగళవారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని చేపట్టారు.ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులందరూ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...40 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులం ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని,విద్యార్థి దశలో ఉన్నప్పుడు వారు చేసిన తీపి జ్ఞాపకాలను మరోసారి నెమరు వేసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి వారికి మెమెంటోస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గురువులు జనార్ధన్,మల్లయ్య, బాలయ్య,తిరుమలరావు,స్నేహితులు మావురం ప్రభాకర్,కట్ట ప్రభాకర్,జిట్టి నందికేశ్వర్,వెంకటలక్ష్మి, సంపూర్ణ,పద్మ, రాములు, మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీలో అంబేద్కర్ జయంతి వేడుకలు...



**బెల్లంపల్లి,ఏప్రిల్14(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీలో భారతరాజ్యాంగ నిర్మాత, రిజర్వేషన్ల ప్రధాత డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన ఆశయాలు, సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సింగతి రాజేష్,మాజీ ఎంపీపీ గోమాస శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమానత్వం,సామాజిక న్యాయం,విద్యా ప్రాధాన్యత వంటి ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో వార్డు సభ్యులు,స్థానిక నాయకులు,యువకులు, మహిళలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్14(సూర్యరేఖ)** ూదళితులు,బడుగు బలహీన వర్గాల ప్రజలకోసం,తమ జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గం,కార్వాన్ డివిజన్ పరిధిలోకి బంజావాడి ప్రాంతంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గజమాలతో అంబేద్కర్ కు సమర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు కూరాకుల కృష్ణ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...సమసమాజ స్థాపన,పౌరుల హక్కులకు తమ రాజ్యాంగం ద్వారా చట్టబద్ధత కల్పించి,దేశానికి ప్రజలకు ఎనలేని సేవలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ వేణుగౌడ్,జియాగూడ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గడ్రే కిషన్, హబీబ్,బీఆర్ఎస్ కార్వాన్ డివిజన్ అధ్యక్షుడు రఘు,మునసింగ్,సాంబ,రవేందర్,వెంకటేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**ధన్వాడ,ఏప్రిల్14(సూర్యరేఖ)** ధన్వాడతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని గోటూరు గ్రామంలో అంబేద్కర్ సంఘం యువజన సంఘం అధ్యక్షులు చుక్కల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి మాజీ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా ధన్వాడలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం బీసీ కాలనీలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.వివిధ పార్టీల నాయకులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.కిష్టాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు రావాలి..

లాల్,నీల్ జెండాల ఐక్యత అవసరం



**నెన్నెల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** రాజ్యాంగ నిర్మాత,దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు దుర్గం లక్ష్మి,కార్యదర్శి కామెర పద్మ నేతృత్వం వహించారు.అనంతరం దుర్గం లక్ష్మి మాట్లాడుతూ...అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల అభ్యున్నతికి అంకితం చేసి,మనువాదాన్ని సవాలు చేస్తూ సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని తెలిపారు.రాజ్యాంగంలో అణగారిన వర్గాల హక్కులను బలంగా ప్రతిష్ఠించడంలో ఆయన పాత్ర అపారమని పేర్కొన్నారు.దళితులు గౌరవంగా జీవించేలా,విద్యా,ఆర్థిక,రాజకీయ రంగాల్లో ఎదగడానికి మార్గం సుగమం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడా రు.అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.యువతకు పిలుపు ఇస్తూ,అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగాలని,సమానత్వ సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.లాల్ జెండా నీల్ జెండా ఐక్యంగా కదలాలి,మార్క్సిజం అంబేద్కర్ ఆలోచనల సమన్వయంతోనే బహుజన రాజ్యం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు)పార్టీ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**కామారెడ్డి జిల్లా,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని జనసేన పార్టీ నాయకుడుకంచర్ల నర్సాగౌడ్ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినంను పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకుడు నర్సాగౌడ్ మాట్లాడుతూ...అంబేద్కర్ మన దేశానికి దిక్సూచి అనే అన్నారు.మన దేశంలోనే కాకుండా ప్రపంచమంతా కూడా గుర్తించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.మన జాతిపిత అంబేద్కర్ ఏ కులానికో,ఈ వర్గానికో,ఏ మతానికో చెందిన వ్యక్తి కాదని ఈయన అందరివాడు అని తెలిపారు.కొన్ని శక్తులు ఈయన పేరును చెరిపివేయాలని చూస్తున్నారు కానీ ఈయన పేరును ఎవరు కూడా చెరిపి వేయలేరని ఈయన చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.పాండు,పత్తిరి శంకర్,ఎం.మల్లేష్, నవీన్,పి.శ్రీకాంత్, సంగి రవి,పాఠశాల స్వామి,పత్తి ఈశ్వర్,ప్రభాకర్,వీర,మహిళ నీరజ పాల్గొన్నారు.

## బోజగుట్ట వివేకానందనగర్ లో అట్టహాసంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధి బోజగుట్ట వివేకానందనగర్ లో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఆసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నబత్ని ముఖేష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వారికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత,న్యాయ కోవిదులు,రాజనీతిజ్ఞులు,అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త,భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దొండి రామ్,వామన్ రావు,విశాల్,అర్జున్,మారుతి,మహిపాల్ సాగర్,శంకర్, నర్సింహ, లడ్డూ, మంగళం,ఇందు బాయి,సురేఖ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్..

జిల్లా కలెక్టర్




**కామారెడ్డి,ఏప్రిల్14(సూర్యరేఖ)** జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంబేద్కర్ చిత్రపటానికి,విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళు లర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య,స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా,విద్య ద్వారా మాత్రమే సామాజిక,ఆర్థిక పురోగతి సాధ్యమని,యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై జిల్లా కలెక్టర్ సమగ్రంగా వివరిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు,బాధ్యతలు,సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ముఖ్యంగా మౌలిక హక్కులు,దిశానిర్దేశక సూత్రాలు పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా చర్చించారు.అలాగే,డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు.అనంతరం ఆయన చూపిన మార్గంలో నడవాలని,రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరికీ పిలుపునిచ్చారు.

## జలమండలి కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని గుడిమల్కాపూర్ జలమండలి కార్యాలయం వద్ద నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాజసేవకులు నవరతన్ ఇండోరియా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివా ళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కార్తిక గోపాలుడు ,మహేంద్ర,రాజ్ కిరణ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..




**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ పరిధిలో డా.బి ఆర్.అంబేద్కర్ 135వజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భాజపా లంగర్ హౌస్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉదయ్ కుమార్ పాల్గొని డా.బి ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..కోట్లాది పీడిత,అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహానేత అని కొనియాడారు.సమానత్వం,స్వేచ్ఛ,సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించిన గొప్ప దార్శనికుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కృషి అపారమని,ప్రతి భారతీయుడు గౌరవించే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు కాంత అర్పణ్ కుమార్,అంజనేయులు,భోగి పరమేశ్వర్,సంతోష్ తదితరులు నివాళులు అర్పించారు.

## రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చివేత..



**నిజాంపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)**మండల పరిధిలోని జెడ్ చెరువు గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై గుంతల వల్ల ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ఈ నేపథ్యంలో ఎస్ఐ రాజేష్, సర్పంచ్ బాబునాయక్,ల ఆధ్వర్యంలో మంగళవారం ఆగుంతలను పూడ్చివేశారు.ప్రమాదాల నివారణకు ఈచర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.ఇదే స్ఫూర్తితో మండల ప్రజలు కూడా తమ గ్రామాల్లోని రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి ప్రమాదాల నివారణకు సహకరించాలని నిజాంపేట పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,సునీత,గ్రామస్తులు ఉన్నారు.

## లంగర్ హౌస్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..




**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్14 (సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ పరిధిలోని సంఘం రాడ్ ప్రశాంత్ నగర్ సర్కిల్ జగ్జీవన్ రామ్,అంబేద్కర్ విగ్రహాల కూడలి వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవ సమితి చైర్మన్ బోగి పరమేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భారత రాష్ట్ర సమితి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవం సింగ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాగులాపల్లి చంద్రకాంత్,పల్లవి,శారదా, కృష్ణదాస్,గోవింద్ రాజ్,కాంత అరవింద్ తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## సామాజిక న్యాయం,విద్య,అభివృద్ధికి యువత కృషి చెయ్యాలి..

మిత్ర కృష్ణ



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని జియాగూడ,గుడిమాల్కాపూర్ అంబేద్కర్ ఎక్స్ రోడ్,లంగర్ హౌస్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంభేద్కర్ 135వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ,ఎస్సీ సెల్ మాజీ చైర్మన్,జియాగూడ మాజీ కార్పొరేటర్ అయిందల మిత్ర కృష్ణ,అతిథిగా యువ నాయకులూ మిత్ర అభిషేక్,లు పాల్గొని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .అంబేద్కర్ ఆలోచనలు సమానత్వం,సామాజిక న్యాయం,విద్య ద్వారా అభివృద్ధి వంటి గొప్ప సిద్ధాంతాలను సమాజం అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకొని నివాళులు అర్పించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..








**నిజాంపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్, చల్మెడ, వెంకటాపూర్ కె గ్రామాల పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్,ల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలను స్మరిస్తూ అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బొమ్మన మల్లేశం,ప్రవీణ్,ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి,కార్యదర్శులు ,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం..



**నిజాంపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)** మండల పరిధిలో కాసింపూర్ తాండ నూతన గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా ఉపాధి హామీ పనులు ప్రారంభించామని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వందరోజుల పనిలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు పని కల్పిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు రాజు, ధరావత్ జ్యోతి ,మహిపాల్,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు తిరుగుతూ ఆరోగ్య సమస్యలపై ఆరా.

కాంగ్రెస్ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్



**నిజాంపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ గడపగడపకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వారికి గోలీలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు,వార్డు మెంబర్లు నరేష్,ధర్మారెడ్డి,శ్రీనివాస్, రవికుమార్,నవీన్,బాబు, సురేష్ ,గౌతమ్, మహేందర్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# లండన్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..





ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** లండన్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు.డా.బి. ఆర్. అంబేద్కర్ లండన్‌లో ఉన్న సమయంలో ఎంతో ముఖ్యమైన పనులు చేశారు.ఆయన జీవితంలో లండన్ ఒక కీలకమైన దశగా చెప్పవచ్చని పేర్కొన్నారు.లండన్ స్కూల్ అఫ్ ఎకనామిక్స్ లో ఆర్థిక శాస్త్రంలో చదివారని గుర్తు చేశారు.గ్రేయ్'స్ ఇన్ లో న్యాయ విద్య (లా)అభ్యసించి ఆయన ఎకానామిక్స్‌లో డాక్టరేట్ కూడా పొందారని వెల్లడించారు.భారత ఆర్థికవ్యవస్థపై పరిశోధనలు, బ్రిటిష్ పాలనలో భారతదేశ ఆర్థిక పరిస్థితులపై లోతైన పరిశోధనలు చేశారన్నారు"ది ప్రాబ్లెమ్ అఫ్ ది రూపీ "వంటి ప్రముఖ గ్రంథాన్ని రచించారు. న్యాయవేత్తగా తయారీ లండన్‌లో బర్రిస్టర్ గా శిక్షణ పొందారని చెప్పారు.తరువాత భారతదేశంలో గొప్ప న్యాయవేత్తగా ఎదగడానికి ఇది బలమైన పునాది అయ్యింది.సామాజిక దృక్పథం అభివృద్ధియూరప్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలు, సమానత్వ భావనలు ఆయన ఆలోచనలపై ప్రభావం చూపాయన్నారు. భారతదేశంలో అణగారిన వర్గాల కోసం పోరాడే సంకల్పం మరింత బలపడింది. రాజకీయ అవగాహన పెంపు బ్రిటిష్ పాలన విధానాలు ,చట్టాలు గురించి లోతుగా అధ్యయనం చేశారు. ఇది తరువాత భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకంగా ఉపయోగపడింది. లండన్‌లో అంబేద్కర్ విద్య,పరిశోధన,మరియు ఆలోచనా పరంగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. అదే ఆయనను తరువాత భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిపింది అని ఆయన అన్నారు.

# అంబేడ్కర్ ఆశయాల సాధన కాంగ్రెస్ తోనే సాధ్యం.





ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్14(సూర్యరేఖ)**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం దేశంలో ఒక కాంగ్రెస్ పార్టీనే పని చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో దళితుల్లోని అన్ని కులాలకు సామాజిక న్యాయం జరిగిందన్నారు. దీంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని రకాల అడ్డంకులు,ఇబ్బందులు ఎదురైనా వర్గీకరణ చేశారని గుర్తు చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఉప్పల్ క్రాస్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఎస్.సిసెల్ బ్లాక్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు .హోంమంత్రి అమిత్ షా నిండు పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను,భారత రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేశారన్నారు.దేశంలో రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఎస్సి సెల్ బ్లాక్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,ఈగ అంజయ్య ముదిరాజ్,రఘుపతి రెడ్డి,తెల్కల మోహన్ రెడ్డి , అకిటి ఆగంరెడ్డి, రాజేష్ ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి, ఖజా మౌలానా,బుసం రఘునాథ్ రెడ్డి,అల్వాల భాస్కర్,మంద మురళి కృష్ణారెడ్డి,గొరిగే మహేష్, రామ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,బూత్కూర్ రాజు,రత్నం, సత్యనారాయణచారి,తోకట రాజు,బాకారం అరుణ్, గోపాల్,జనగాం రామకృష్ణ,ఆఫ్జల్, అన్వార్. కంచమిది శ్రీను,నాగూర్ భాష,మోహన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ 135వ జయంతిని పురస్కరించుకొని ఉప్పల్ సర్కిల్లోని పలు డివిజన్లో అంబేద్కర్ కి పూలమాలవేసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు.ఉప్పల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి,చిల్కానగర్ డివిజన్లోని షెడ్యూల్ కులాల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి మరియు ఈస్ట్ కళ్యాణపురి వార్డు ఆఫీస్ ప్రాంతంలో సందీప్ భూషణ్,వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథులుగా పాల్గొని అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించారు,అదేవిధంగా ఉప్పల్ చౌరస్తాలో మేడ్చల్ మల్కాజ్గిరి షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత మేధావి,భారత రాజ్యాంగ రూపశిల్పి,సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘననివాళులు అని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, బింగి శ్రీనివాస్,మాస శేఖర్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్,అశోక్ చారి,సుందర్,ఎండి షఫీ,ఎండి హనీఫ్,నర్సింగ్ నేత,శ్యామ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**బెల్లంపల్లి,ఏప్రిల్14(సూర్యరేఖ)** ప్రపంచ మేధావి,దళితవర్గాల ఆరాధ్య దైవం, నవభారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు,సీనియర్ న్యాయవాది కొయ్యల ఏమాజి, పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ పాల్గొన్నారు.తాండూరు మండలం,మంచిర్యాల పట్టణం, గోదావరిఖని, ఎన్టిపిసి ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండలం అధ్యక్షుడు భరత్ కుమార్,జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్,సీనియర్ నాయకులు కేశవరెడ్డి, పులగం తిరుపతి,శ్రీకృష్ణ దేవరాయలు,తుకారాం, గోవర్ధన్,రామన్న యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రావణ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,నర్సింగ్,సిద్ధం మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు నేటి తరానికి ఆదర్శనీయం..



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** మహాత్మాజ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వరంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పురానాపూల్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర అధ్యక్షులు కే.ఎం.గురుచరణ్, అతిధులుగా రాష్ట్ర యువజన అధ్యక్షులు జి.నరేష్,సలహాదారులు జంగయ్యలు పాల్గొని డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ..అంబేద్కర్ భరత రాజ్యాంగ నిర్మాతగా,ప్రముఖ సంస్కర్తగా,ఆర్థిక వేత్తగా,న్యావాదిగా,అంటరానితనం కులావివక్షపై జీవితాంతం పోరాడి బడుగు బలహీన వర్గాల కోసం,కార్మికుల హక్కుల కోసం కృషి చేశారన్నారు.స్వతంత్ర భారతదేశంలో మొదటి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారన్నారు.ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ నాగేష్,బద్రి ,లక్ష్మణ్,రామ్,గన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్





**ఉప్పల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్‌లో భారత రాజ్యాంగ శిల్పి, మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్,లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ...మహమ్మద్ రఫీక్ అంబేద్కర్ ఆలోచనలు సమాజంలో సమానత్వం, న్యాయం,స్వేచ్ఛ కోసం మార్గదర్శకమని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫీక్,మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ భాషా,వల్లపు శ్రీకాంత్ యాదవ్,నామ రాజిరెడ్డి,ఎం.లింగం,సందీప్,భాస్కర్,బొక్క సురేష్, ముత్యాల జంగయ్య,శాగా శ్రీధర్,ముత్యాల బాబురావు,సీమ కళ్ళ జంగయ్య,ఎండీ జిల్లు, అస్మత్, పాషా,సతీష్ గౌడ్,నరసింహ,బుల్లెట్ అశోక్, సచిన్,గాయత్రి గౌడ్,అంబికా,మెంగా శోభ, తబస్సుసోమ్ బేగం,ఖాసీంగౌడ్,గొలుసుల సామి, సైదులు యాదవ్,చోటు బాయ్, నాగరాజ్, శంభో లింగం నరసింహకుమార్ స్థానిక నాయకులు, యువత,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనింబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

# ఘనంగా కొల్చారం మండల వ్యాప్తంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..





రాజ్యాంగ రూపకర్త ఊరు వాడల నీరాజనాలు

**కొల్చారం,ఏప్రిల్ 14(సూర్యరేఖ)**ఊరు వాడల చిన్న పెద్ద,కులమాతాల అతీతంగా, పార్టీల అతీతంగా అందరూ సందడిగా చేరి ప్రతి గ్రామంలో పండగను తలపించేలా మొదటి న్యాయశాఖమంత్రి,భారత రాజ్యాంగా నిర్మాణకుడు డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఓగొప్ప వేడుకగా చేసుకున్నా ప్రజానికం. కొల్చారం మండలంలోని చిన్నఘణాపూర్, రంగంపేట,యెనగండ్ల, కోనాపూర్, తుక్కపూర్ ,పైతర, సదాశివనగర్,సంగాయిపేట, వరిగుంతం ,కోల్చారం, అంసానిపల్లి,పోతాన్ శెట్టిపల్లి,కిష్టాపూర్,రాంపూర్, జలాల్ పూర్, కొంగొడ్ గ్రామాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మరియు చిత్రపటాలకు పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చేసిన కృషిని కోనియాడుతూ రాజ్యాంగ నిర్మాణం లో ఆయన పొందు పర్చిన అంశాలను గుర్తుచేసు కున్నారు.ఆ మహానీయుని సేవలు ఆయన ఎదుర్కోన అంటారాని రూపుమాపడానికి చేసిన కృషి మహోన్నతం.నేడు సమాజంలో అందరూ భినత్వంలో ఏకత్వం కలిసి మెలిసి జీవిస్తూన్నారంటే కారణం అంబేద్కర్ భారత రాజ్యాంగంలో 3వ భాగంలో 14-18 అధికరణంలో సమానత్వపు హాక్కు ఇవ్వడంతో ఎటువంటి తారతమ్యం లేకుండా సహోదర భావంతో ఉంటున్నారని గుర్తుచేసుకోవడం జరిగింది .అంబేద్కర్ ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయ్యలని నాయకులు పిలుపు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజకీయ నాయాకులు, వివిధ సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## నేడు మాకుల వేంకటేశ్వరుడి 'పారువేట'

భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు..

ఆలయ ఈఓ ఎన్.వెంకట్రావు



**మరిపెడ,ఏప్రిల్14(సూర్యరేఖ)** కోరిన కోర్కేలు తీర్చి భక్తుల పాలిట కొంగు బంగారంగా భాసిల్లుతున్న శ్రీమాకుల వేంకటేశ్వ రస్వామి'పారువేట' (జాతర)బుధవారం కన్నుల పండువగా జరుగనుంది.లోక రక్షణ కోసం జరుగనున్న మాకుల వేంకటేశ్వరస్వామి పారువేట (బండ్లు తిరుగుట)మహా ఘట్టాన్ని తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారు.ప్రతి ఏటా చైత్ర శుద్ధ ఏకాదశి నుంచి జాతర బ్రహోత్సవాలు ప్రారంభమై చైత్ర బహుళ త్రయోదశితో ఈఉత్సవాలు ముగుస్తాయి.భక్తులు స్వామివారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లిస్తారు.కోరిన కోర్కెలు తీరిన భక్తులు తలనీలాలు సమర్పిస్తారు.వేలాది మంది భక్తులు వచ్చే ఈ ఘట్టానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ ఎన్. వెంకట్రావు,ఆలయ అనువంశిక చైర్మన్ నల్లాన్ చక్రవర్తుల జగనాధాచార్యులు తెలిపారు.జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని విధాల వసతులు కల్పించినట్లు,ప్రాంగణంలో తాగునీరు,విద్యుత్ తదితర వసతులు ఏర్పాటు చేసినట్లు ఈఓ తెలిపారు.జాతరలో అత్యంత ముఖ్యమైన ఘట్టం పారువేటకు వేంకటేశ్వరస్వామి మాకుల ఆలయ సమీపంలోని అడవికి అశ్వవాహనంపై ఊరేగింపుగా వెళ్తారు.స్వామివారికి ఎదురేగి దర్శనం చేసుకుంటే మనసులోని కోర్కెలు నేరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.ఈ ఘట్టంతో పక్షం రోజుల నుంచి జరుగుతున్న మాకుల జాతర ముగుస్తుంది.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**కొల్చారం,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం సీతారాం తండా గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బి.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమ్లి మోహన్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్,పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి,పంచాయతీ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మనిషి ప్రాణం చాలా విలువైనది..

డీజీపీ శివధర్ రెడ్డి




**కామారెడ్డి,ఏప్రిల్14(సూర్యరేఖ)**మనిషి ప్రాణం చాలా విలువైనదని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి అన్నారు.ఆ ప్రాణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డిజిపి అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన డీజీపీ శివధర్ రెడ్డికి కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు అనంతరం ఆయన రోడ్డు మార్గాన నిజామాబాద్ ఇందల్వాయి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై చంద్రాయన్ పల్లి గ్రామం వద్ద విఐడిఎస్ నో డిజిపి ప్రారంభించారు. అనంతరం డిజిపి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ ధరించాలని, పిల్లలకు కూడా హెల్మెట్ పెట్టాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు నివారించడంతో విలువైన ప్రాణాలను రక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని అన్నారు జాతీయ రహదారిపై డిఫెన్స్ డ్రైవింగ్ తప్పకుండా పాటించాలని,ఒకే మార్గంలో వెళ్తున్న వాహనాల మధ్య డిస్టెన్స్ మెయింటెనెన్స్ చేయాలని ఆయన అన్నారు.మనపై ఆధారపడ్డ భార్య బిడ్డలకు ఇతర కుటుంబ సభ్యులకు కన్నీరు మిగల్చకుండా చూడాలన్నారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని డిజిపి సూచించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కోనాపూర్ లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..



**కొల్చారం, ఏప్రిల్ 14(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొల్చారం ఎస్ఐ మహ్మద్ మొహీనుద్దీన్ ముఖ్యఅతిథి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం,ఉపసర్పంచ్ మురళి,కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు,మాజీ సర్పంచ్ కన్నారం రమేష్, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు ఎల్లయ్య,కన్నారం పద్మారావు,బండి అంజయ్య,సదాశివరెడ్డి,కన్నారం సిద్దయ్య,సాకలి భాగయ్య,అంబేద్కర్ యూత్ సభ్యులు బొడ్డు రూబెన్,మెట్టి యాదగిరి,ఎర్ర అనిల్, ఎర్ర సుమన్,ఎర్ర మహేందర్,ఎర్ర పురుషోత్తం,ఎర్ర ప్రవీణ్ కుమార్,ఎర్ర సుధాకర్,ఎర్ర హర్షవర్ధన్, మోత్కుశంకర్,చాకలి నిఖిల్,బండి చిన్న మల్లేశం, కోనాపూర్ గ్రామ పెద్దలు,చిన్నలు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..






**కొల్చారం,ఏప్రిల్14(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం కొంగోడు,నాయిని జలాల్పూర్ గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్లు స్వామి,దేవి సింగ్ మరియు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భ ంగా ఆమహనీయుని ఫోటోకు పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి జెండా ఎగురవేసి వారిని స్మరించుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో ఉపసర్పం చ్ వెంకటనరసింహులు సీనియర్ నాయకులు వేమారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డి.జె.రాజు,మండల ఎస్సీసెల్ అధ్యక్షులు యేసు రాజు,పంచాయితీ వార్డు మెంబర్లు గంగ స్వామి ప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ నాయకులు ప్రభాకర్ కిష్టయ్య ప్రభుదాస్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి,సమానత్వం స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం

నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం



**మరిపెడ,ఏప్రిల్14(సూర్యరేఖ)** అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వం స్థాపనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి గ్రామ పంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పాత్ర ఎంతో విశిష్టమైనదని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వం స్థాపనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.విద్య,సమాన హక్కులు,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.యువత విద్యను ఆయుధంగా చేసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘననివాళులు అర్పించారు.

## దళిత రత్న అవార్డుకు దక్కిన సన్మానం..

దళిత రత్న అవార్డు గ్రహీత బీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు యోహాన్



**కొల్చారం,ఏప్రిల్14(సూర్యరేఖ)** గత సంవత్సరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులమీదుగా రవీంద్రభారతిలో దళిత రత్న అవార్డు అందుకున్న బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోషికే యోహన్,అయితే వారి సొంత గ్రామంలో నిర్వహించిన 135వ జయంతి వేడుకల్లో కుల బాంధవులు గ్రామ పెద్దలు వారిని ఆ అవార్డుకు గౌరవాన్ని తెచ్చే విధంగా వారు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంత్రి చేతుల మీదుగా తీసుకున్నప్పుడు పొందలేని ఆనందం తగిన గౌరవం ఉత్సాహం సంతోషం పొందలేనంత ఈ అవార్డు అందుకోవడానికి అర్హత సాధించడానికి కారకులైన గ్రామ పెద్దలు కుల బంధువుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం వారిచేత సన్మానించబడడం నన్ను ఎంతగానో ఆనందానికి గురిచేస్తుంది.ఈ సందర్భంగా వీరందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇంకా మునుముందు ఏఏ అవకాశాలు ఏ అవార్డులు ఎంత పెద్ద ఘనత కూడా కన్నతల్లి లాంటి గ్రామాన్ని కుల బంధువులను మర్చిపోను అని యోహాన్ తెలియజేశారు.

# ఏడుపాయలలో భక్తులకు భయం..

కొల్చారం మండలం ఏడుపాయల టి జంక్షన్ ప్రాంతం రాత్రి వేళల్లో రణరంగాన్ని తలపిస్తోంది..

**కొల్చారం,ఏప్రిల్14(సూర్యరేఖ)** కొల్చారం మండలం ఏడుపాయల టి.జంక్షన్ ప్రాంతం రాత్రి వేళల్లో రణరంగాన్ని తలపిస్తోంది.ఏడుపాయల శ్రీవనదుర్గాభవాని మాతను దర్శించుకునేందుకు వచ్చేభక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మద్యం మత్తులో ఉన్న కొందరు దుండగులు భక్తుల వెంటపడి కర్రలతో దాడులు చేస్తుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.స్థానిక హోటళ్ల యాజమాన్యాలు నాసిరకమైన,కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తూ భక్తులను మోసం చేస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆహార నాణ్యత పై ప్రశ్నిస్తే,బౌన్సర్లను పెట్టుకొని భక్తులపై దాడులకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు .సోమవారం రాత్రి హైదరాబాద్,కు చెందిన భక్తులు కొత్తగా కొనుగోలు చేసిన బుల్లెట్ బండికి పూజ చేయించుకొని తిరుగు ప్రయాణంలో ఒక హోటల్లో భోజనం చేయడానికి వెళ్లారు. అక్కడ ఆహారం నాణ్యతపై ప్రశ్నించగా,కొందరు దుండగులు హోటల్ నుండి కర్రలు తీసుకొని వారిపై దాడి చేశారు.ఈ దాడిలో భక్తులు గాయపడగా, వారు తీసుకొచ్చిన బుల్లెట్ బండిని కూడా ధ్వంసం చేశారు.తీవ్ర రక్తస్రావంతో భక్తులు ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీస్తూ చేసిన ఆర్తనాధాల వీడియోలు స్థానికంగా వైరల్ అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే



ఘటన స్థలానికి చేరుకొని దుండగులను అదుపులోకి తీసుకున్నారు .అయినప్పటికీ, ఏడుపాయల దుర్గామాతను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు సరైన భద్రత లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తమవుతోంది.అర్ధరాత్రి వరకు హోటళ్లు తెరిచి ఉండటం వల్ల మద్యం సేవించి దుండగులు భక్తులను భయపెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తుల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాత్రి సమయంలో నిర్ణీత సమయానికి హోటల్ లు మూసివేసేలా చూడడంతో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఏడుపాయలకు వచ్చే యాత్రికులుకోరుతున్నారు.

# సమానత్వం కోసం అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి..






ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిలుపు

**బెల్లంపల్లి,ఏప్రిల్14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బెల్లంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారు. ఆయన చూపిన మార్గం నేటికీ సమాజానికి దిక్సూచి. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు,అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం మనందరి బాధ్యత యువత అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి"అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ దావస్వాతి రమేష్ బాబు,వైస్ చైర్మన్ రగంశెట్టి సత్యనారాయణ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య,కౌన్సిలర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం..

అంబేద్కర్ చేసిన కృషి స్ఫూర్తిదాయకం..

ఆ మహనీయుడి ఆశయాలను నేటితరం కొనసాగించాలి..

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోల కార్తిక్ రెడ్డి







**రాజేంద్రనగర్,ఏప్రిల్14(సూర్యరేఖ)** బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ చౌరస్తాలో జైభీమ్ జైరామ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోల కార్తిక్ రెడ్డి,ఆర్టిఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్ ,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,వై.శ్రీధర్,కోలన్ సుభాష్ రెడ్డి,గుమ్మడి కుమార్,సరికొండ వెంకటేష్,సూరెడ్డి సాయిరెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య,ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు దాసరి రమేష్ ప్రధానకార్యదర్శి మంగళారం శ్రీనివాస్,జీవన్ దాస్,ఎడ్లకాడి సూర్యం, మహేందర్,నాగని సురేష్,మోహన్ రావు,న ర్సింగ్ రావు,పత్తిరాజు పత్యార నరసింహ ,పోరెడ్డి ధర్మారెడ్డి, ఎస్.వెంకటేష్,శీలం తిరుప తిరెడ్డి,బాబురావు,మల్లేష్ యాదవ్,లతో కలిసి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...దేశంలో అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా



రాజ్యాంగాన్ని రూపొందించాడని అన్నారు.దేశం లోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు.దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు.సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి,అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు.ప్రజలంతా మొదట విద్యావం తులైతేనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని నమ్మి ఆ దిశగా కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు .స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ దక్కేలా రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు.ఆయన కల్పించిన హక్కుల తోనే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్పష్టం చేశారు.ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు.ఈ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు,కుల సంఘాలు, తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## పరమేశన్న చొరవతో మల్లాపూర్ డివిజన్‌లో ప్రజా సమస్యకు తక్షణ పరిష్కారం..

భవాని నగర్‌లో డ్రైనేజీ పనుల ప్రారంభం



**ఉప్పల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకులు నెమలి అనిల్ కుమార్ మరోసారి తన ప్రజాహిత దృక్పథాన్ని చాటుకున్నారు."బస్తి బాట" కార్యక్రమం సందర్భంగా భవానినగర్,స్ట్రీట్ నెంబర్- 3,స్ట్రీట్ నెంబర్-15 ప్రాంతాలను సందర్శించిన నెమలి అనిల్ కుమార్ దృష్టికి అక్కడి ప్రజలు తీవ్ర డ్రైనేజీ సమస్యను తీసుకొచ్చారు.వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైనేజీ స్తంభించడంతో దోమలు పెరిగి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై వెంటనే స్పందించిన నెమలి అనిల్ కుమార్ సంబంధిత అధికారులతో పాటు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి వివరించి,సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.అనంతరం అధికారులను వెంట తీసుకుని స్థలాన్ని పరిశీలించిన ఆయన,భవానినగర్ ప్రాంతంలో కొత్త డ్రైనేజీ పైపులు ఏర్పాటు చేస్తూ నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రాథమిక వసతులు అందించడం తన బాధ్యతగా భావిస్తూ, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం అందించడంలో నెమలి అనిల్ కుమార్ కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో భవానినగర్ కాలనీ వాసులు,మల్లాపూర్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ వుండం శ్రీనివాస్,సీనియర్ నాయకులు కొయలకొండ రాజేష్,హరికృష్ణ,పవన్,కృష్ణ పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఎంపీ వంశీకృష్ణ పర్యటన అంబేద్కర్‌కు ఘన నివాళి



**బెల్లంపల్లి,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం బెల్లంపల్లిలో పర్యటించి,భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక కాంటా చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... అంబేద్కర్ సామాజిక న్యాయానికి అజరామర ప్రతీకగా,సమానత్వానికి మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన అపారమైన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్ )

**ఉప్పల్,ఏప్రిల్14(సూర్యరేఖ)**



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్135వ జయంతి సందర్భంగా షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ఉప్పల్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)బీరప్పగడ్డ డివిజన్‌లోని ఎస్‌బిహెచ్ బ్యాంక్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఇర్షాద్ ఖాన్ కి భారత రాజ్యాంగ గ్రంథాన్ని బహుమతిగా అందజేశారు.అలాగే జైభీమ్ మేధావుల యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పాల్గొని డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు,సమానత్వం మరియు సామాజిక న్యాయంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సందీప్ భూషణ్, అంజయ్య,శ్రీరామ్,శ్రావణ్ తదితర ప్రముఖులు మరియు అనేక మంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ..."డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి,సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలి"అని పేర్కొన్నారు.

# పురపాలక సంఘం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**మందమర్రి,ఏప్రిల్14(సూర్యరేఖ)**పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తుంగపిండి రాజలింగు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు .ప్రముఖ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్తగా ఆయన దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు."నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావ్,జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావ్"అనే అంబేద్కర్ సందేశాన్ని స్మరించుకుంటూ,ప్రజలందరూ ఆయన ఆశయాలను అనుసరించాలని సూచించారు .ప్రశ్నించకుండా సమాధానం దొరకదని ,ప్రయత్నం లేకుండా విజయం సాధ్యం కాదని ఆయన చెప్పిన మాటలను గుర్తుచేశారు.అంబేద్కర్ అంటరానితనం నిర్మూలనకు,సమానత్వ సమాజ నిర్మాణానికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించిన ఆయనకు భారత ప్రభుత్వం "భారతరత్న"పురస్కారం ప్రదానం చేసిన విషయాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పరంకుషం కృష్ణ ప్రసాద్,ప్రజారోగ్య కార్మికుడు చిప్పకూరి రాజశేఖర్,ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మారిశెట్టి గోపీకృష్ణ,సిస్టమ్ మేనేజర్ అకారి శిరీష్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బొల్లు శ్యాంబాబు,టాన్ మిషన్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్ ఎనుగు రఘురాం, ఈచునూరి రవీందర్, బెక్కం ప్రసాద్,మామిడిపల్లి తిరుపతి,గోలే అశోక్ చక్రవర్తి,తగరం రవి,తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయి భోజన్ అన్నార్తులకు మహా అన్నదానం..





**బెల్లంపల్లి,ఏప్రిల్ 14(సూర్యరేఖ )**అంబేద్కర్ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో బాయిజమ్మ సాయిసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ భాయ్,హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ ఇమ్రాన్ సహకారంతో సాయి భోజన్ మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రైల్వే రడగంబాల బస్తీలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్‌లో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం బజార్ ఏరియా కాంటా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నార్తులకు, పేద ప్రజలకు సాయిభోజన్ పేరిట మహా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి మాట్లాడుతూ... అంబేద్కర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా ఆయన అందించిన హక్కులను సద్వినియోగం చేసుకొని,ప్రతి ఒక్కరూ మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, కౌన్సిలర్లు ఈట రాకేష్,మీర్జా కలీం బేగ్,యూత్ కాంగ్రెస్ నాయకులు భోగే శ్రావణ్,బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు,మహిళా విభాగ సభ్యులు,ట్రస్ట్ సేవకులు మరియు స్థానిక బస్తి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన




బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్




**ఉప్పల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** నాచారం డివిజన్,హెచ్ఎంటినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జరిగిన డా.బిఆర్. అంబేద్కర్135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు.ఆ మహానీయుడు అందరికీ సమాన హక్కులు కావాలని రాజ్యాంగంలో పొందుపరిచే సర్వాధికారాలు అందరికీ ఉండాలని ఆలోచనతో రాజ్యాంగంలో పొందుపరిచిన దాన్ని అమలు జరిగేలా మనమందరం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంగం అశోక్, కృష్ణంరాజు, నరేష్ క్రాంతి, యాదగిరి, మహేష్, మహేందర్, సహదేవ,ఆశన్న, నర్సింగ్,పార్షిరాం హరి, వెంకటేష్,అర్జున్,ధనం, సందీప్,కుమార్, ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి ,డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి,గందమల్ల గోపి, నవీన్ చింటూ ,వేణుగోపాల్,సురేందర్ స్వామి ,క్రాంతి కుమార్,మంజులవాణి, అరుణ, పార్వతి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమానత్వానికి అంబేద్కర్ మార్గమే దిక్సూచి..



**చెన్నూర్,ఏప్రిల్14(సూర్యరేఖ)** భీమారం మండలం నర్సింగాపూర్ గ్రామపంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కాజీపేట రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నీలాల తిరుపతి (చిన్న),నీలాల దుర్గయ్య,నీలాల తిరుపతి,నీలాల పోశం,గాదన వేణి మల్లేష్,దుర్గం శ్రీనివాస్,కుంభాకర్ సుధాకర్,నీలాల బాపు మేస్త్రి,నీలాల నరేందర్, మారపాక రాజేష్,నీలాల పవన్ తదితరులు పాల్గొన్నారు.మహిళల్లో నీలాల లక్ష్మి,కాసిపేట మల్లేశ్వరి,మారపాక సుగుణ,మారపాక సుమ, సరూప సరోజన పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పెద్దలు,రూప బాపు, గ్రామ కార్యదర్శి క్రాంతి తేజ,వార్డ్ మెంబర్ నీలాల నరేందర్ హాజరై అంబేద్కర్ ఆశయాలను ప్రజలు ఆచరించాలని సూచించారు.ఈ సందర్భంగా నీలాల రాజమల్లు మాట్లాడుతూ...అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గం సమాజానికి దిక్సూచి అని పేర్కొన్నారు.మొత్తం వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

## ఘనంగా శాంతిఖని గనిలో అంబేద్కర్ జయంతి వేడుకలు..



**బెల్లంపల్లి,ఏప్రిల్14(సూర్యరేఖ** బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పంచశీల జెండాను ఆవిష్కరించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,ఉద్యోగులు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన చూపిన సమానత్వం,సామాజిక న్యాయం మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానేత అని,దేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు.ఆయన సిద్ధాంతాలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు,సింగరేణి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## బింగి శ్రీనివాస్ కు ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు




**ఉప్పల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం,మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని ఉప్పల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల సమస్యలు, అలాగే స్థానిక ప్రజల మౌలిక సదుపాయాల లోపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి,వాటి పరిష్కారానికి కృషి చేసిన వారిలో బింగీ శ్రీనివాస్ కి ప్రతిష్టాత్మకమైన దళిత రత్న అవార్డు ప్రదానం చేయడమైనది.ఈ అవార్డు,మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేంద్ర రెడ్డి,ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ వినోద్ కుమార్,లు అందజేసారు.స్థానిక ప్రజల సమస్యలను,ముఖ్యంగా విద్యార్థుల సమస్యలను పోరాడి,వాటి పరిష్కారానికి తన కృషి చేసినందుకు ఈ గౌరవం దక్కిందని,అంబెడ్కర్ అలోచన విదానాన్ని ముందుకు తీసుపోతానని, అవార్డుకు ఎంపిక చేసినందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారులకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ విభాగం అధికారులు,స్థానిక దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,రాజకీయ నాయకులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సింగరేణి సంస్థ వెన్నెముక..







**కార్మిక మంత్రి వివేక్**

**సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**

**మందమర్రి,ఏప్రిల్14(సూర్యరేఖ)** సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందని కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మందమర్రి ఏరియాలోని సింగరేణి గ్రీన్ పార్క్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి,శిక్షణ, కర్మాగారాల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఆయనకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఘన స్వాగతం పలికారు .అనంతరం ఆయన పతాకాన్ని ఆవిష్కరించి, ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ సందర్భంగా సీనియర్ హిందీ పండిట్ జామి ప్రసాద్ రావు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించగా, డి.జి.ఎం(ఐఈ) కె.కిరణ్ కుమార్ సంగీతం అందించిన 'అంబేద్కర్ థీమ్ సాంగ్'ను విడుదల చేశారు.కమ్యూనికేషన్ సెల్ బృందం ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి జి.వివేక్ వెంకటస్వామి,సమాజంలో సమానత్వం సాధన కోసం డా.అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్త బొగ్గు గనుల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని సంస్థను మరింత అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు.గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ.భాస్కర్,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ఎస్.ఓటు జి.ఎం జి.ఎల్. ప్రసాద్(కన్వీనర్), డి.జి.ఎం(పర్సనల్)చి.అశోక్ (అధ్యక్షుడు),ఎస్. రమేష్ (సీఎంఓఏఐ ప్రెసిడెంట్),ఎస్.సురేష్ (డీజీఎం ఈఅండ్ఎం),ఎస్.శ్రీధర్ (ఎస్ఈ సివిల్),ఎ.చంద్రమౌళి (ఎస్సి ఎంప్లాయీస్ లైజన్ ఆఫీసర్),జి.బాబు (ఎస్టీ ఎంప్లాయీస్ లైజన్ ఆఫీసర్),దాసరి సుదర్శన్, కె. హరి రామకృష్ణ,టి. తారాచంద్,బానోత్ తిరుపతి, మహ్మద్ ముస్తఫా,పి.రాజు తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి డి.వై పి.ఎం ఎం.డి ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ వ్యాఖ్యాతలుగా వ్యవహరించగా, భారీ సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజ బొల్లారంలో ఘనంగా డా.బి ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



**మేడ్చల్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)**ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.భారత రాజ్యాంగ సృష్టికర్త,మహనీయుడు ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు.అణగారిన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ రూపశిల్పి అని తెలిపారు. ?ఆయన కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు,అక్షరాన్ని ఆయుధంగా మార్చి సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం కోసం పోరాడిన ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు కె. చంద్రశేఖర్,బి.లక్ష్మణ్,కే.సత్యనారాయణ,బి.రాజు, డి.నాగరాజు, డి. రాకేష్, ఎస్. ధర్మేందర్, ఎస్. భాస్కర్,కైరా గోపి,దుడ్డు మహేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో వార్డు కౌన్సిలర్ మహేశ్వరి రాజేష్,బిఆర్ఎస్ మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శి బి.సుదర్శన్,గ్రామ పెద్దలు బాలగిరి వెంకటేష్, రెడ్డిపల్లి వెంకటేష్,కూరాకుల మల్లేష్,పిల్లి లక్ష్మీనారాయణ,దొడ్డు బిక్షపతి,దొడ్డు వెంకటేష్, ఆకుల రమేష్,కురాకుల రమేష్,నారాయణ గౌడ్,కురాకుల మహేష్,గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పూడూరులో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు..

**మేడ్చల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల'ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక'లో భాగంగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పూడూరు-కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరులో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శిస్తూ స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.ట్రాఫిక్ సీఐ మధుసూదన్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు పేద,ధనిక తేడా లేకుండా అందరినీ దెబ్బతీస్తాయని తెలిపారు.తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని,తాగి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం క్షేమంగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు.హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సీఐ అద్దాని సత్యనారాయణ తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మంట్ ధరించాలని, ద్విచక్ర వాహనం కలిగి ఉన్న ప్రతి ఒక వ్యక్తి తప్పనిసరిగా హెల్మెంట్ వాడాలని తెలిపారు.ఇటీవల మేడ్చల్ పట్టణంలోని పారిశ్రామిక వాడ వద్ద జరిగిన ఓ రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలిసి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ద్విచక్ర వాహనదారులే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాల గురవుతున్నారని తెలిపారు.ట్రిపుల్ రైడింగ్,హెల్మెట్ లేకపోవడం మరణాలకు ప్రధాన కారణాలన్నారు.పోలీసుల చర్యల వల్ల ప్రమాదాల రేటు తగ్గుతుందని ప్రమాదం జరిగిన'గోల్డెన్ అవర్ 'లో బాధితులను ఆసుపత్రికి



చేర్చిన వారికి ప్రభుత్వం రూ.25వేల నగదు బహుమతి ఇస్తుందని తెలిపారు. అనంతరం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన గ్రామానికి చెందిన విద్యార్థులు భవన,భవ్య,కుసుమ ప్రియలకు ట్రాఫిక్ సీఐ మధుసూదన్ శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో సైతం మరెన్నో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు యాదవ్,మాజీ ఎంపీటీసీ సింగరేణి పోచయ్య,మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కోలా వెంకటేష్,శేఖర్ రెడ్డి,యాటవెల్లి హన్మంత్ రెడ్డి, తుపాకుల కృష్ణ,జనార్దన్ యాదవ్,ట్రాఫిక్ ఎస్సై పరశురాం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ ఒఅలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహణ..

**రోడ్డు భద్రతపై అవగాహన పెంపుతోనే ప్రమాదాల నివారణ**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**




**మందమర్రి,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌరస్తా వద్ద అరైవ్ ఒఅలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ హాజరై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18వరకు జరుగుతున్న 'అరైవ్ ఒఅలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రోడ్డు భద్రతపై అవగాహన పెంపుతోనే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ,బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.ప్రభుత్వం మెరుగైన రహదారులను నిర్మించినప్పటికీ వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు ప్రత్యేకంగా రోడ్డు భద్రతపై సూచనలు ఇచ్చారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు,ప్రజాప్రతినిధులు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. "మోటారు వాహన చట్టంలోని నిబంధనలు పాటిస్తూ, ఇతరులకు అవగాహన కల్పిస్తూ,ప్రమాదాలను నివారించేందుకు బాధ్యతగా వ్యవహరిస్తాము"అని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,మందమర్రి సీఐ పర్స రమేష్,ఎస్సై గోపతి నరేష్,ప్రజాప్రతినిధులు ,యువత,ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నీరు పెట్టిస్తున్న కౌలు రైతు గాథ..

**పచ్చని చేను ఎండిపోవడంతో ప్రాణాలు వదిలిన రైతు..**



**మసాయిపేట,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** చెట్ల తిమ్మాయపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వ్యవసాయం కలిసిరాక,అప్పుల భారం పెరిగిపోవ డంతో పొన్న సాయిబాబా అనే యువ రైతు మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు.సాయిబాబా తనకున్న ఒక ఎకరా భూమితో పాటు మరో రెండు ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేశారు.అయితే,సాగు చేసిన వరి పంటకు నీరందించాల్సిన బోర్లు ఎండిపోవడంతో చేతికి రావాల్సిన పంట కళ్లముందే ఎండిపోయింది. పెట్టిన పెట్టుబడి రాకపోగా, వ్యవసాయం కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన,తన పొలం వద్ద ఉన్న చింత చెట్టుకు చీరతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచారు.మృతుడికి భార్య వెంకటమ్మ,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అన్నదాత మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న

**బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్**



**ఉప్పల్, ఏప్రిల్14 (సూర్యరేఖ)** చిలుకానగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమా నికి ముఖ్యఅ తిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ఉద్యమ కారుడు ,ఉప్పల్ జేఏసీ నియోజకవర్గం నేత నేర్ధం భాస్కర్ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.షెడ్యూలు కులాల అధ్యక్షులు యాదన్న ఆధ్వర్యంలో సభాధ్యక్షులు బలరాం,లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదాను భారత రాజ్యాంగాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ...భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తి ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రాజకీయంగా సామాజికంగా ఉద్యోగ పరంగా వారితో వారికి జనాభా ప్రాతిపదికన వారికి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యను ప్రతి ఒక్కరికి అందించాలని గొప్ప సంఘసంస్కర్తగా అంబేద్కర్ స్ఫూర్తిని అందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంఘాలు,రాష్ట్ర బీసీ కోకన్వీనర్ సత్యరాజ్ గౌడ్,పాపిరెడ్డి, రవి,సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఇన్సూరెన్స్ ధీమా..

**స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ సేల్స్ మేనేజర్ భాషిపంగు మధుసూదన్**



**మరిపెడ,ఏప్రిల్ 14 (సూర్యరేఖ)** ఇన్సూరెన్స్ తో కుటుంబం ధీమాగా ఉండవచ్చని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ బంజారాహిల్స్ బ్రాంచ్ సేల్స్ మేనేజర్ భాషిపంగు మధుసూదన్ అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మరిపెడ పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసి అనంతరం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం అన్నదానం కార్యక్రమంలో భాగంగా అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వైజర్స్ ఎడవల్లి పరుశు రాములు,మాదారపు మల్లేశం,పడిధల ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి..

దళారులను నమ్మి మోసపోవద్దు..

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

రైతులు పండించిన చివరి గింజ వరకు కొంటాం..

అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి.. వెను వెంటనే కాంటాలు వేయాలి.. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్‌రాంచంద్రునాయక్





**మరిపెడ,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు.మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని తండ ధర్మారం,తానంచర్ల గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మాట్లాడుతూ.. .రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించాలనే సంకల్పంతో రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి, వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తుందని,దీనిలో భాగంగా రుణమాఫీ,రైతు భరోసా,పంటలకు బోనస్, రైతు భీమా,ప్రతి పంటకు మద్దుతు ధర కల్పిస్తూ రైతన్నలకు సహాయ సహకారాలు అందిస్తుంద న్నారు.సీఎం రేవంత్రెడ్డి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక దృష్టి సారించడం వల్ల దేశంలోనే వరి ధాన్యం పంట దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా మందున్నదని తెలిపారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2389,గ్రేడ్ బిరకానికి రూ.2369 మద్దతు ధరతో అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు.రైతుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఇన్చార్జి చైర్మన్ సుమలత, తహశీల్దార్ కృష్ణవేణి,ఏఓ వీరాసింగ్,తండ ధర్మారం. సర్పంచ్ గుగులోత్ బాబునాయక్,తానంచర్ల సర్పంచ్ కొమ్ము అశోక్,నాయకులు కాలం రవీందర్ రెడ్డి, రామసహాయం రఘునందన్ రెడ్డి,గండి వీరభద్రం, గుగులోత్ నరేందర్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ గుగులోత్ బాల కిషన్,బండ మధు, ఉపసర్పంచ్ వీరన్న,వెంకన్న,గుండగాని బాబు ,పిఏసిఎస్ సీఈఓ బొల్లెపల్లి నరేష్, చారీ,గణేష్, ఎల్లయ్య,నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పైపు లీక్‌తో వృథా అవుతున్న మంచినీరు ప్రజల ఆగ్రహం..





**బెల్లంపల్లి,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని ప్రధాన రహదారిపై తాగునీటి పైపు లీక్ అవడంతో పెద్ద ఎత్తున మంచినీరు వృథాగా పోతుండడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ సమస్యను అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పైపు నుంచి నిరంతరం లీకవుతున్న నీరు రహదారిపై నిల్వ ఉండటంతో వాహనదారులు,పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రహదారిపై నీరు నిలిచిపోవడంతో జారిపడే ప్రమాదం పెరిగిందని,ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో రహదారి చెడిపోవడానికి కూడా ఈ లీకేజీ కారణమవుతోందని వారు పేర్కొంటున్నారు.ఇక ఎండలు మండుతున్న ఈ కాలంలో పట్టణంలోని అనేక కాలనీలకు తాగునీటి సరఫరా సరిగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా,ఇలాంటి పరిస్థితుల్లో నీరు వృథా కావడం మరింత బాధాకరమని కాలనీవాసులు అంటున్నారు.ప్రతిరోజూ వందల లీటర్ల నీరు వృథా అవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పైపు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని,రహదారిపై నిలిచిన నీటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు..విప్లవ శక్తి

మంత్రి గడ్డం వివేక్





**మందమర్రి,ఏప్రిల్14(సూర్యరేఖ)** “బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు..ఒక శక్తి, ఒక విప్లవం”అని కార్మిక,ఉపాధి గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు.అంబేద్కర్ పట్టణ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి గడ్డం వివేక్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,డీసీపీ ఏ. భాస్కర్,జీఎం ఎన్.రాధాకృష్ణ హాజరయ్యారు. మంగళవారం మార్కెట్‌లోని సింగరేణి పాఠశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం మంత్రి పంచశీల పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సింగరేణిలో దళిత వర్గాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని,వారికి అంబేద్కర్ ఒక గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచి కులవివక్షను ఎదుర్కొన్నప్పటికీ అంబేద్కర్ తన కృషి,పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి 23 డిగ్రీలు సాధించడం విశేషమన్నారు. లండన్‌లో చదివి ఆర్థిక శాస్త్రంలో ప్రతిభ కనబరిచిన ఆయన, రాజ్యాంగ రూపకల్పన ద్వారా అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ ముందుకు సాగాలని పిలుపునిస్తూ “జై భీం” నినాదంతో తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, పట్టణ కాంగ్రెస్ నాయకులు,అంబేద్కర్ యువజన సంఘాలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సీఐ రమేష్, ఎస్సైలు గోపతి నరేష్,జాడి శ్రీధర్ బందోబస్తు నిర్వహించారు.

## రామంతాపూర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఉప్పల్,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ రూపశిల్పి,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో రామంతాపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా గౌరవ నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ అంకితభావంతో పనిచేశారని,ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని,అంతేకాకుండా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో,అందరికీ సమాన హక్కులు కల్పించడంలో రాజ్యాంగం పాత్రను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్,వల్లపు జగన్ యాదవ్,తాళ్ల బాలకృష్ణగౌడ్,రేపు నరసింహ కురుమ,కొంపల్లి ఉపేందర్,శాగా రవి,చంద్రమౌళి, వెంపటి శ్రీనివాస,గుండె బిక్షపతి,పెరక బద్రీనాథ్, గోసుల మధు, ఆది సత్యనారాయణ,దర్శనల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్,ఉలిగొండ నారాయణదాస్,బాసర్ల లింగం కురుమ,శైలేందర్, మాసి రెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఉపేందర్ యాదవ్,తమ్మలి రవి,సురేష్ శర్మ,వెంపటి రామ్ రాజ్,భారత్, రామబ్రహ్మం, విక్రమ్,సురేష ,మురళి,వేముల తిరుపతయ్య మరియు మహిళా నాయకురాలు తాళ్లమంగ, వీణ,సువర్ణ షిండే,రమాదేవి,లావణ్య, సంగీత,లక్ష్మి,ప్రసన్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపురం గ్రామంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి



**మరిపెడ,ఏప్రిల్14(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ కమిటీల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకను ఘనంగా సన్మానించారు.ఈ వేడుకకు గ్రామ సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంఎంపీ గాదె అశోక్ రెడ్డి, ఎస్ఐ వీరభద్ర రావు,ఉపసర్పంచ్ బందు యాకయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కేసముద్రం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రాంపల్లి రవి హాజరై ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ కమిటీల సభ్యులతో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల ఘన నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ...దేశంలో అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనిదని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించాడని అన్నారు.ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గోపిచంద్, గ్రామ పెద్దలు బందు రమేష్, పాల్వాయి ఇద్దయ్య, కొమ్ము రమేష్,వీసంపల్లి ఉమేష్,చింత యాకయ్య,పాల్వాయి శ్రీకాంత్,బాబు ,ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు బందు వీరన్న, ఉపాధ్యక్షులు పాల్వాయి యాకన్న,ప్రధాన కార్యదర్శి చింత వీరన్న,గౌరవ అధ్యక్షులు బందు పరశు రాములు,బందు రామన్న, చింత వెంకన్న,పాల్వాయి ఎల్లయ్య,ఎంఎస్ఎఫ్ కమిటీ అధ్యక్షులు బందు కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులు పాల్వాయి రామయ్య, ప్రధాన కార్యదర్శి గుండెపాక రాంబాబు,గౌరవ అధ్యక్షులు బందు యాకయ్య, చింత రమేష్, పాల్వాయి నాగయ్య,గ్రామ వార్డు మెంబర్స్,ఆశ,అంగన్ వాడి టీచర్లు,గ్రామ పెద్దలు,ఎమ్మార్పీఎస్ పెద్దలు, నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగంపై చేస్తున్న దాడిని తిప్పి కొట్టాలి..

కెవిపిఎస్,సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి

కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు

జిన్నా లచ్చయ్య



**మరిపెడ,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** 2014లో అధికారంలో కూర్చున్న బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య భారత రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఈ దాడిని దేశ పౌరులు తిప్పి కొట్టాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత న్యాయవాది,బడుగు జీవుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి జరిగింది.ఈ కార్యక్రమానికి ముందుగా సిఐటియు జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య, నందిపాటి వెంకన్నతో కలిసి లచ్చయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ,మాజీ సభ్యురాలు జిన్న మాధవి, కెవిపిఎస్ నాయకులు జిల్లా ఎల్లయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూబాధితులకు పరిహారం చెల్లించాలి..

జీవనాధారం కోల్పోయామని ఆవేదన

కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా పనులు ప్రారంభించారు..

ఎవరికీ చెదని భూమి అని,తప్పుడు నివేదిక ఇచ్చిన రెవెన్యూ అధికారులు

మహబూబ్ నగర్ జిల్లా మూసాల్ లో ఇచ్చినట్టు పరిహారం ఇవ్వాలి..

**రామాయంపేట ఏప్రిల్14(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ కోసం సేకరించిన భూమికి సంబంధించి తమకు న్యాయం చేయాలని బాధితులు జలగడుగుల నరేష్ విన్నవించారు.సోమవారం మున్సిపల్ పాలకవర్గానికి ఈ విషయమై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడు నరేష్ తమ గోడును వెళ్లబోసుకుంటూ పాఠశాల నిర్మాణం కోసం సర్వేనంబర్ 1421/239/2, 1421/239/1లో ఉన్న తమ రెండు ఎకరాల భూమిని తీసుకోవడం జరిగిందని తెలిపారు.స్థానిక రెవెన్యూ అధికారులు తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే,ఎలాంటి నోటీసులు లేకుండానే ఈ భూమిని పాఠశాల నిర్మాణం కోసం కేటాయించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సదరు భూమి ఎవరికీ చెందని అనాధీన భూమిగా తప్పుడు నివేదిక ఇచ్చి అధికారులను తప్పుదోవ పట్టించారని విమర్శించారు.తమ వద్ద అన్ని రకాల పట్టాలు,సాగు పత్రాలు ఉన్నప్పటికీ,తమ జీవనాధారమైన భూమిని లాక్కున్నారని బాధితులు వాపోయారు.గతంలో మహబూబ్‌నగర్ జిల్లా ముక్తల్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం సేకరించిన భూములకు ప్రభుత్వం ఏ విధంగానైతే



నష్టపరిహారం అందించిందో అదే పద్ధతిలో తమకు కూడా తగిన పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని ఈ సందర్భంగా బాధితులు స్పష్టం చేశారు

# అన్ని వర్గాలకు సమానత్వం కల్పించిన మహనీయుడు అంబేద్కర్

వచ్చే ఏడాదిలో రామన్ కాలనీ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు కృషి

**మందమర్రి,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ ఒక కులానికి మాత్రమే నాయకుడు కాదని,సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం కల్పించిన మహనీయుడు అని ప్రముఖ పారిశ్రామికవేత్త,చదరంగం రాష్ట్ర అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు,రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు ఎంపీ సిరాజ్ ఉర్ రెహమాన్ పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని రామన్ కాలనీలో అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంచశీల జెండాను ఆవిష్కరించి, అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిరాజ్ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ...మహిళల హక్కులు,సామాజిక న్యాయం,సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం అపారమని కొనియాడారు.ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ సేన నాయకుడు తుంగపిండి రాజేష్ కుమార్ మాట్లాడుతూ...వచ్చే ఏడాదిలో రామన్ కాలనీ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహ



ప్రతిష్టాపనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకా వెంకటస్వామి శ్రమశక్తి అవార్డు గ్రహీత తుంగపిండి రాంచందర్,దళిత రత్న తుంగపిండి రాజేష్ కుమార్,అంబేద్కర్ సేన జిల్లా అధ్యక్షుడు రమేష్,నాయకులు ఈగ కనకయ్య, కొలిపాక సాంబయ్య,మేకల శంకర్,రాము,అక్రమ్ సతీష్,బెక్కం నరేష్,గడ్డం శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం..



మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

**రామాయంపేట,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.స్వేచ్ఛ,సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని,కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి.కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,న్యాయవాది జీవన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు దీపక్ కుమార్,సంధ్య నవీన్, ఉదయ్ కుమార్,గౌస్,సోహెల్,జుబేర్ అహ్మద్, మహిళా నాయకురాలు అంకం.చంద్రకళ రాధ,నాయకులు,కిష్టగౌడ్,అంజగౌడ్,కిష్టయ్య, విశ్వం, లింగారెడ్డి,ప్రభు రెడ్డి,కిషన్,మాయ.మల్లేశం, ఆర్కే శ్రీనివాస్,ఏనుగుల రాజు,సునీల్,రవి లక్ష్మీనారాయణ,దశరథం,ఇందాడ్,సంతోష్ ,వెంకట్ ,ఆంజనేయులు ,ప్రభాకర్,లక్ష్మణ్,కిషన్,మోహన్,ఇస్మాయిల్,రవి తదితరులు పాల్గొన్నారు.

## పోతాన్ శెట్టిపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శం..



**మాసాయిపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)** మాసాయిపేట మండల పరిధిలోని పోతాన్ శెట్టిపల్లి గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ ఉప్పల ప్రశాంత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు.కేవలం వేడుకలకే పరిమితం కాకుండా,సామాజిక బాధ్యతను చాటుకుంటూ ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే సంకల్పంతో ఆక్స్ బో కంపెనీ సహకారంతో గ్రామస్థులకు చెత్తబుట్టలను పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బుట్టలనే వాడాలని సర్పంచ్ కోరారు.అదేవిధంగా, గ్రామీణ యువతను క్రీడల వైపు మళ్లించి వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో సర్పంచ్ ఉప్పల ప్రశాంత్ తన సొంత నిధులతో యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాసాయిపేట ఎంపీడీవో విఘ్నేశ్వర్ మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ముఖ్యంగా యువత గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో ఆక్స్ బో కంపెనీ ప్రతినిధి నుమాన్,వార్డు సభ్యులు,గ్రామ యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామాయంపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత,షెడ్యూల్డ్ కులాల ఆద్యుడు అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచంలోని చిన్న దేశాలు కూడా సాధించలేని స్వేచ్ఛను భారతదేశం సాధించిందంటే, అది డాక్టర్ అంబేద్కర్ కృషి వల్లేనని ఆయన అన్నారు. అన్ని దేశాల నుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగాన్ని రూపొందించారని, మేధావుల ఆలోచనల వల్లే మనం నేడు ప్రజాస్వామ్యంతో సంతోషంగా జీవిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని ఆయన అన్నారు.ఉన్నత భావాలతో రాసిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుని,వారి జీవితాలను ప్రభావితం చేశాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు,వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్,తో పాటు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మరిపెడ,ఏప్రిల్14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మరిపెడ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద,మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలే నేటి ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించాయని తెలిపారు.అలైవ్ కార్యక్రమంలో భాగంగా అదనపు ఎస్ఐ కోటేశ్వరరావు,ట్రాఫిక్ నిబంధనలు,హెల్మెట్ పట్ల అవగాహన కల్పించి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు మెరుగు రాము, జాటోతు సురేష్,గంట్ల గౌతమ్ రెడ్డి,గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి,గుగులోత్ నీలా లచ్చిరాం,కాంతమ్మ కరణ్ సింగ్, ఇస్లావత్ తిరుపతి,లూనావత్ జియో రమేష్, పానుగోతు రాములు,బాదావత్ బేబీ శ్రీ రవి, సత్యవతి యుగంధర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేక్ షేక్ తాజుద్దీన్,నాయకులు పానుగోతు రాంలాల్,గంధసిరి అంబరీష,షేక్ అజీజ్, అలువాల ఉపేందర్ ప్రజాపతి,మహమ్మద్ అప్సర్, బాషిపంగు రవికాంత్, దేవరశెట్టి లక్ష్మినారాయణ, ఇద్దయ్య,మాజీ కౌన్సిలర్ పరశురాములు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు రంజిత్,యూత్ సభ్యులు శివ,కిరణ్, దారుణ, బాలకృష్ణ,రాజా,శ్రీనివాస్,రాకేష్, మనోజ్,సందీప్ ,శ్రీకాంత్, మోహన్, సాయి, ఉదయ్,మనోజ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..





**మంచిర్యాల,ఏప్రిల్14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంచిర్యాల పట్టణం ఉత్సాహభరితంగా మారింది.పట్టణవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహనీయునికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంచిర్యాల ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పాత మంచిర్యాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కూడా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించగా,ఐఎంఏ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ...డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం కావాలని పేర్కొన్నారు. సమానత్వం,న్యాయం,సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేటర్లు,నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం..

మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి



**మరిపెడ,ఏప్రిల్14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు.భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అరుణ,ధర్మయ్య,బిచ్చు,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం.

రామయంపేట మెదక్ చౌరస్తాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..





**రామాయంపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)** బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రామాయంపేట పట్టణంలోమెదక్ చౌరస్తాలోని బీఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లి జితేందర్ గౌడ్,చౌదరి సుప్రభాత్ రావు,లు మాట్లాడుతూ..దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.స్వేచ్ఛ,సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు.భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని,కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె హైమద్,బాదే చంద్రం,కౌన్సిలర్లు పదవ వార్డు కౌన్సిలర్ మధ్యలో మాధవి రమేష్,ఐదవ వార్డు కౌన్సిలర్ చౌదరి చరిత, రెండవ వార్డు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఆరెళ్ల జంగ్లయ్య సేవలు చరిత్ర పుటల్లో నిలుస్తాయి..

జీవన్ సింగ్.



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్14(సూర్యరేఖ)** దివంగత ఆరెళ్ల జంగ్లయ్య సేవలు చరిత్ర పుటల్లో నిలుస్తాయని భారత రాష్ట్ర సమితి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ అన్నారు.లంగర్ హౌస్ డీఫోర్ట్ ఫంక్షనల్ లో దివంగత ఆరెళ్ల జంగ్లయ్య దశదిన సంతాప సభలో పాల్గొన్న జీవన్ సింగ్ మాట్లాడుతూ..ఆయన లంగర్ హౌస్ యాదవ్ సంఘం సీనియర్ సలహాదారులుగానూ,డిఫెన్స్ కాలొనీ హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్,లంగర్ హౌస్ యాదవ్ సంఘం సలహాదారులుగా,లంగర్ హౌస్ బస్తీ ప్రజల అత్యంత సన్నిహితులు,కుటుంభం కలహాల సలహాదా రులుగా సేవలందించారని,అందుకే ప్రజల గుండెల్లో అయన గూడు కట్టుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కంటెస్టెడ్ ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ కార్వాన్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ ఖాన్,మజ్లిస్ రాజేంద్ర నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ,మాజీ కార్పొరేటర్ స్వామి యాదవ్,ఏ.సి.పి జావేద్,పీస్,మైత్రీ కమిటీ నాయకులు డి.నర్సింగ్ రావుగౌడ్,బీజేపీ మాజీ కార్పొరేటర్ సి.ఉదయ్ కుమార్,గోల్కొండ జగదంబ టెంపుల్ మాజీ చైర్మెన్స్ చంటి బాబు,వివిధ పార్టీల,వివిధ బస్తీల సంఘాల నాయకులూ హాజరై అఖిల భారత యాదవ సంఘం లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షుడు ఆరేళ్ళ శ్రీశైలం యాదవ్ ను,వారి సోదరుడు ఆరేళ్ళ వెంకటేష్ యాదవ్ ను,అఖిల భారత యాదవ్ లతో పాటు ఆరేళ్ళ కుటుంబ సభ్యులకు వారి,వారి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారిని ఓదార్చడం జరిగినది.

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యతగా భావించాలి..

మరిపెడ ఎస్ఐ వీరభద్రరావు

అంబేద్కర్ జయంతి వేడుకల్లో గ్రామాలలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ



**మరిపెడ,ఏప్రిల్14(సూర్యరేఖ)** రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మరిపెడ ఎస్ఐ వీరభద్రరావు అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని అనేపురం, ఎల్లంపేట ,చిల్లంచర్ల, రాంపురం,తదితర గ్రామాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వీరభద్రరావు మాట్లాడుతూ... ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరిగి అమూల్యమైన జీవితాలను కోల్పోవాల్సి వస్తున్నదని అన్నారు.మద్యం సేవించి,హెల్మెట్ లేకుండా ధరించి,సీట్ బెల్ట్ దరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు,రోడ్ సేఫ్టీ ప్రమాదాలు పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తానని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు,నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న కళాశాలలో జాబ్ మేళా...



**రామయంపేట,ఏప్రిల్ 14(సూర్యరేఖ)** రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల18న జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి తెలిపారు.ఎంఎస్ ఎన్ కెమికల్ పరిశ్రమకు చెందిన ప్రతినిధుల ఆధ్వర్యంలో జాబ్ మేళా కొనసాగుతుందని చెప్పారు.ఇంటర్మీడియట్ ఎంపీసీ,బైపీసీ,ఒకేషనల్ ఎంఎల్ టి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాలలో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జాబ్ మేళా కొనసాగుతుందన్నారు.అట్టి విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె సూచించారు.ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనం కంపెనీ ఆధ్వర్యంలో చెల్లించడం జరుగుతుందన్నారు.17 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## అగ్నిమాపక వారోత్సవాలు..



**రామాయంపేట,ఏప్రిల్14(సూర్యరేఖ)** మున్సిపల్ పరిధిలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు అగ్నిమాపక సిబ్బంది నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్,7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**మందమర్రి,ఏప్రిల్14(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మందమర్రి పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సింగరేణి హైస్కూల్ ముందు గల అంబేద్కర్ విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం పట్టణ యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్ నాయకత్వం వహించాగా ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ల శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...డా.బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమని,ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్,మాయ రమేష్, నూతి తిరుపతి,ఖాసీం,గరిగే సుమన్,కటుకొజ్వల వేణు,జమాల్ పూరి సత్యనారాయణ,ఆవుల సాగర్, పిట్టల సుధాకర్,తులసి వాసు,వలబోజు రాజవీరు, ముత్తోజు రాజు, శ్రీరామోజు సంతోష్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,